
ఆంధ్రజ్యోతి
ANDHRAJYOTHY
5
జయశంకర్ భూపాలపల్లి
ఆదివారం 6 ఏప్రిల్ 2025





పరిహారంతోనే పంచాయితీ..

కొలిక్కిరాని మామునూరు ఎయిర్‌పోర్టు భూసేకరణ

- నిర్మాణానికి 253 ఎకరాలు అవసరమని అంచనా
- సేకరణకు రూ.205కోట్లు విడుదల చేసిన సర్కారు
- రైతులతో ప్రజాప్రతినిధులు, అధికారుల సమావేశం
- ఎకరాకు రూ.2కోట్లకు రైతుల డిమాండ్.. రూ.60లక్షలలోపే అధికారుల మొగ్గు
- కొలిక్కిరాకపోవడంతో రైతుల వెనుకంజ
- ఒకే గ్రామంలోనే భూముల విలువలో తేడాలు ఉండడంతో ఆగ్రహం
- రెవెన్యూ అధికారులు మార్కెట్ ధర పెంచలేదని రైతుల ఆగ్రహం

7

దేవుడు వరమిచ్చినా.. పూజారి కనికరించని చందంగా ఉంది మామునూరు ఎయిర్‌పోర్టు నిర్మాణం అంశం. ఓరుగల్లు వాసుల చిరకాల వాంఛ అయిన విమానయానం దరిచేరిందనుకున్న తరుణంలో ఇతర అంశాలు అడ్డుపడుతుండడం నిరాశను కలిగిస్తోంది. మామునూరు ఎయిర్‌పోర్టు నిర్మాణానికి కేంద్రం గ్రీన్‌సిగ్నల్ ఇవ్వగా.. అందుకు సంబంధించిన ఏర్పాట్లను అధికారులు వేగంగా చేపట్టారు. ఇందులో ప్రధానంగా భూసేకరణ సవాల్‌గా పరిణమించింది. ఇంతకు ముందు మామునూరులో ఎయిర్‌పోర్టు ఆధీనంలో ఉన్న సుమారు 694ఎకరాలకు తోడుగా మరో 253 ఎకరాల భూమి కావాల్సి వచ్చింది. భూసేకరణకు రాష్ట్ర ప్రభుత్వం రూ.205కోట్లను విడుదల చేసింది. దీంతో ప్రజాప్రతినిధులు, అధికారులు మామునూరు పరిసర గ్రామాల రైతులతో చర్చించారు. భూమి అప్పగించాలని విజ్ఞప్తి చేశారు. అయితే రైతులు భూమి ఇవ్వడానికి కొన్ని షరతులు పెట్టారు. తొలుత భూమికి బదులు భూమి ఇవ్వాలని, కుటుంబంలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం కల్పించాలని కోరారు. కుదరదని అధికారులు చెప్పడంతో ఎకరాకు రూ.2కోట్ల వరకు చెల్లించాలని పట్టుబట్టారు. అయితే ఎకరాకు రూ.30లక్షలు చెల్లిస్తామని అధికారులు చెప్పగా రైతులు ఒప్పుకోలేదు. ప్రాంతాన్ని బట్టి రూ.60లక్షలు చెల్లిస్తామని అధికారులు చెప్పగా రైతులు సమ్మతించలేదు. పరిహారం విషయం కొలిక్కిరాకపోవడంతో ఎయిర్‌పోర్టు నిర్మాణ పనుల్లో జాప్యం జరుగుతోంది. ప్రభుత్వ పెద్దలు స్పందించి పరిష్కరించాలని నగరవాసులు విజ్ఞప్తి చేస్తున్నారు.

- ఆంధ్రజ్యోతి ప్రతినిధి, వరంగల్



ముస్తాబైన భూపాలపల్లి శ్రీభక్తాంజనేయస్వామి ఆలయం

సీతారాముల కల్యాణం చూతము రారండీ..

- నేడు శ్రీ జానకీరాఘవుడి పెళ్లి
- ముస్తాబైన ఆలయాలు
- ఏర్పాట్లు పూర్తి చేసిన దేవాదాయ అధికారులు
- పలు చోట్ల వేడుకలకు హాజరుకానున్న ప్రముఖులు



కల్యాణ మహోత్సవానికి గణపురం మండలం చెల్పూరులోని రామాలయంలో ముస్తాబైన స్వామి వారు

భూపాలపల్లిటౌన్, ఏప్రిల్ 5(ఆంధ్రజ్యోతి): చైత్రశుద్ధ నవమి ఆదివారం జిల్లా అంతటా శ్రీరామ నవమి వేడుకలను జరుపుకునేందుకు ప్రజలంతా సన్నద్ధమయ్యారు. శ్రీరామ నవమి వేళ శ్రీ సీతారామచంద్రస్వామి కల్యాణోత్సవాన్ని వాడవాడలా అన్ని గ్రామాలు, పట్టణాల్లో పెద్ద ఎత్తున నిర్వహించేందుకు ఉత్సవ కమిటీలు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశాయి. ఈ మేరకు ఆయా ఆలయాల్లో నిర్వాహక కమిటీ సభ్యులు సర్వం సిద్ధం చేశారు. పెళ్లి మండపాలను సర్వాంగ సుందరంగా అలంకరించారు. కల్యాణోత్సవాన్ని తిలకించేందుకు భక్తులు అశేష సంఖ్యలో తరలిరానుండటంతో చలువ పందిళ్లు వేశారు. సౌండ్ సిస్టంలను ఏర్పాటు చేశారు. పూలు దండలు, మామిడి తోరణాలతో ఆలయాలను అలంకరించారు. ఆదివారం మధ్యాహ్నం 12.15 గంటలకు పుష్యమి నక్షత్ర అభిజిత్ కర్కాటక లగ్న సుముహూర్తాన వేద మంత్రాలతో శ్రీ సీతారాముల కల్యాణ మహోత్సవం జరుగుతుందని పండితులు తెలిపారు. మంత్రోచ్చరణల మధ్య అత్యంత వైభవంగా జరగనుందని చెప్పారు.

జిల్లాలోని ప్రధాన ఆలయాలు ఇవే..

మహాదేవపూర్ మండలంలోని శ్రీకాళేశ్వర ముక్తీశ్వర స్వామి దేవాలయంలో రాములోరి కల్యాణోత్సవం అత్యంత వైభవంగా జరగనుంద. ఇందుకు అన్ని ఏర్పాట్లు చేసినట్లు ఆలయ కమిటీ పేర్కొంది. అలాగే గణపురం మండలంలోని రామాలయం, రామలింగేశ్వరస్వామి ఆలయం, చెల్పూరులోని కేటీపీపీ రామాలయం, భూపాలపల్లిలోని శ్రీసీతారామాంజనేయస్వామి ఆలయం, శ్రీభక్తాంజనేయస్వామి ఆలయం, రేగొండ మండలంలోని రావులపల్లి, రూపిరెడ్డిపల్లిలోని రామాలయంలో కల్యాణ వేడుకలు జరుగనున్నాయి. అలాగే చిట్యాల మండలంలోని శ్రీప్రసన్నాంజనేయస్వామి ఆలయం, నైన్‌పాక నాపాక దేవాలయం, కాటారంలోని ఆంజనేయ స్వామి ఆలయం, ధన్వాడలోని దత్తాత్రేయస్వా మి ఆలయం, బొప్పారంలోని శ్రీరామాంజనేయస్వామి ఆలయంలో వేడుకలు జరుగుతాయి. మల్హర్ మండలంలోని తాడిచర్ల శ్రీవెంకటేశ్వరస్వామి ఆలయంలో ఘనంగా శ్రీరామనవమి వేడుకలు నిర్వహించనున్నారు.

హాజరుకానున్న ప్రముఖులు

శ్రీసీతారాముల కల్యాణ మహోత్సవానికి భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు పలు ఆలయాల్లో పాల్గొననున్నారు. అలాగే ధన్వాడలోని శ్రీ దత్తాత్రేయ స్వామి ఆలయంలో ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు హాజరు కానున్నారు. పట్టణంలోని సుభాష్‌కాలనీలో ఉన్న శ్రీసీతారామాంజనేయస్వామి ఆలయంలో జరిగే కల్యాణ మహోత్సవానికి సింగరేణి జీఎం దంపతులు, మాజీ కౌన్సిలర్లు, వ్యాపారవేత్తలు పాల్గొననున్నారు. బీజేపీ నాయకులు ప్రత్యేక కార్యక్రమాలను నిర్వహించనున్నారు.

ములుగులో దేవాలయాలు ముస్తాబు

సీతారాముల కల్యాణానికి ఏర్పాట్లు పూర్తి



ఏటూరునాగారం రామాలయం ఎదుట చలువ పందిళ్లు

ములుగు, ఏప్రిల్ 5(ఆంధ్రజ్యోతి): శ్రీరామనవమి వేడుకలను అంగరంగ వైభవంగా జరిపించేందుకు ఏర్పాట్లు ముమ్మరమయ్యాయి. ఉత్సవ కమిటీల ఆధ్వర్యంలో ఆలయాలను ముస్తాబు చేశారు. ఆదివారం ఉదయం 11.52గంటలకు పునర్వసు నక్షత్రం, అభిజిత్ లగ్నంలో సీతారాముల కల్యాణాన్ని జరిపించనున్నారు. జిల్లా కేంద్రంలోని సీతారామచంద్రస్వామి ఆలయాలతోపాటు మల్లంపల్లి, బండారుపల్లి, దేవగిరిపట్నం, చిన్నగుంటూరుపల్లి రామాలయాలు, జంగాలపల్లి, మదనపల్లిలోని వెంకటేశ్వరస్వామి దేవాలయాలు వెంకటాపూర్, నల్లగుంట, లక్ష్మీదేవిపేట, చల్వాయి, గోవిందరావుపేట, పస్రా, ఏటూరునాగారం, మంగపేట, రాజుపేట, రామన్నగూడెం, కమలాపురం, వాజేడు, వెంకటాపురం, తదితర గ్రామాలలోని రామాలయాలలో వేడుకలు కన్నులపండువగా జరిపేందుకు ఏర్పాటు చేశారు. విద్యుత్ దీపాలతో అలంకరించారు. 'వరుడు: అయోధ్యనగరాధిపతి దశరథ మహారాజు జ్యేష్ఠ పుత్రుడు శ్రీరామచంద్రమూర్తికి.. వధువు మిథిలానగరాధిపతి జనకమహారాజు గారి పుత్రిక సీతాదేవితో వివాహం' అంటూ రూపొందించిన ఆహ్వాన పత్రికలను ఇప్పటికే పుర ప్రముఖులు, ప్రజలకు అందజేశారు. మహిళా భక్తులు కఠిన ఉపవాసం ఉంటూ గోటి తలంబ్రాలను తయారు చేసి ఆలయ కమిటీలను సమర్పించారు. శనివారం ఉదయం నుంచే ఆయా ఆలయాల ఎదుట టెంట్లు ఏర్పాటు చేశారు. మామిడి తోరణాలు కట్టారు. పెద్దసంఖ్యలో హాజరయ్యే భక్తులకు తీర్థప్రసాదాల వితరణ కోసం సర్వం సిద్ధం చేశారు. కొన్నిచోట్ల అన్నప్రసాద వితరణకు ఏర్పాట్లు చేశారు. సాయంత్రం ఉత్సవమూర్తుల విగ్రహాలు, సీతారాముల చిత్రపటాలతో శోభాయాత్రలు నిర్వహించనున్నారు.



ములుగులోని సీతారామాంజనేయస్వామి ఆలయంలో మామిడి తోరణాలు కడుతున్న భక్తులు



సమావేశంలో మాట్లాడుతున్న హుస్సేన్ నాయక్

రైతు కూడా సైనికుడే..

- అన్నదాతలు చనిపోతే పట్టించుకోరా?
- రెవెన్యూ, ఐటీడీఏ అధికారులపై జాతీయ ఎస్టీ కమిషన్ సభ్యుడు హుస్సేన్‌నాయక్ అసహనం
- మొక్కజొన్న బాధిత కుటుంబాలకు పరామర్శ
- మోసగించిన విత్తన కంపెనీలపై చర్యలు తీసుకుంటామని హామీ

6

WANTED
FEMALE ENGLISH TEACHER
Who has good Fluency in English Communication & has Experience in Teaching Social, Mathematics & Hindi for Classes 1st to 7th in
PRADEEP HIGH SCHOOL
English Medium.
Kapuwada, Hanamkonda.
Cont : 9515261096



రోడ్డు ప్రమాదంలో ఒకరి మృతి

మరో ఘటనలో ఒకరికి గాయాలు



ఉప్పలయ్య (ఫైల్)

కాటారం (మహదేవపూర్ రూరల్), ఏప్రిల్ 5 (ఆంధ్రజ్యోతి) : కాటారం మండల పరిధిలో శనివారం రెండు రోడ్డు ప్రమాదాలు జరిగాయి. వేర్వేరుగా చోటుచేసుకున్న ఈ ఘటనల్లో ఒకరు మృతి చెందగా మరొకరికి తీవ్ర గాయాలయ్యాయి. స్థానికులు, పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. కాటారం మండల కేంద్రానికి చెందిన పస్తం ఉప్పలయ్య(60) బైక్‌పై కొత్తపల్లి నుంచి కాటారం వైపు వస్తుండగా వెనక నుంచి కారు ఢీకొంది. దీంతో ఆయన తీవ్రంగా గాయపడ్డాడు. దీంతో ఆయన్ను భూపాలపల్లి వంద పడకల ఆస్పత్రికి తరలించారు. చికిత్స పొందుతూనే శనివారం సాయంత్రం ఉప్పలయ్య మృతి చెందినట్లు కాటారం ఎస్సై శ్రీనివాస్ తెలిపారు. ఈమేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టినట్లు తెలిపారు. మరో ప్రమాదం కాటారం-మంథని మార్గంలో శంకరాంపల్లి వద్ద జరిగింది. కేశరాంపల్లికి చెందిన బొమ్మన నరేందర్‌రెడ్డి బైక్ అదుపు తప్పి కిందపడిపోయాడు. దీంతో ఆయనకు తీవ్ర గాయాలయ్యాయి.

అదుపు తప్పిన కారు

నలుగురికి గాయాలు

మహాముత్తారం, ఏప్రిల్ 5 (ఆంధ్రజ్యోతి): కారు అదుపు తప్పడంతో నలుగురికి గాయాలైన సంఘటన మండలంలో శనివారం చోటుచేసుకుంది. పెద్దపల్లి జిల్లా గోదవరిఖనికి చెందిన బోగిరి విజయ్‌కుమార్, ఎం. అశోక్, శేఖర్, రాంరెడ్డి మహాముత్తారం మండలం మీదుగా ములుగు జిల్లా మేడారం వెళ్తుండగా యామన్‌పల్లి సమీపంలో ఈ ఘటన జరిగింది. కారు అదుపు తప్పి రోడ్డు కిందకు దూసుకెళ్లింది. దీంతో కారు ధ్వంసమై నలుగురికి గాయాలయ్యాయి. వీరిలో ఒకరు స్వల్పంగానూ, ముగ్గురు తీవ్రంగానూ గాయపడినట్లు తెలిసింది. క్షతగాత్రులను 108 సిబ్బంది భూపాలపల్లి వంద పడకల ఆస్పత్రికి తరలించారు. ఈ ఘటనపై విచారణ చేస్తున్నట్లు ఎస్సై మహేంద్ర కుమార్ తెలిపారు.



ప్రమాదానికి గురైన కారు

ఘనంగా బాబూ జగ్జీవన్‌రామ్ జయంతి

భూపాలపల్లి కలెక్టరేట్, ఏప్రిల్ 5(ఆంధ్రజ్యోతి): డాక్టర్ బాబూ జగ్జీవన్‌రామ్ జయంతి వేడుకలు కలెక్టరేట్‌లో శనివారం ఘనంగా జరిగాయి. జగ్జీవన్‌రామ్ చిత్రపటానికి కలెక్టర్ రాహుల్‌శర్మ, ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు పూలమాలవేసి నివాళి అర్పించారు. చిట్టచివరి పేదలకు సంక్షేమ పథకాలు అందినప్పుడే మహనీయుల ఆశయాలు సాధించినవారమవుతామన్నారు. విద్యనభ్యసించడం వల్ల ప్రజల జీవితాల్లో స్పష్టమైన మార్పు వస్తుందనడానికి బాబూ జగ్జీవన్‌రామ్ జీవితం నిదర్శనమన్నారు. దేశంలో హరితవిప్లవం, భారత వ్యవసాయన్ని ఆధునీకరించడంలో ఆయన ఎంతో కృషి చేశారని కొనియాడారు. యువత బాబూ జగ్జీవన్‌రామ్ బాటలో నడుస్తూ దేశానికి మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. ఈకార్యక్రమంలో అదనపు కలెక్టర్లు అశోక్‌కుమార్, విజయలక్ష్మి, ఎస్సీ వెల్ఫేర్ అధికారి సునీత, డీఆర్డీవో నరేష్, డీఎంహెచ్‌వో మధుసూదన్, డీఈవో రాజేందర్, డీఎస్పీ సంపత్‌రావు తదితరులు పాల్గొన్నారు.

బాబూ జగ్జీవన్‌రామ్ చిత్రపటానికి నివాళి అర్పిస్తున్న కలెక్టర్ రాహుల్‌శర్మ, ఎమ్మెల్యే గండ్ర



వ్యాపారి ఆత్మహత్య



దేవేందర్(ఫైల్)

ములుగు, ఏప్రిల్ 5(ఆంధ్రజ్యోతి): జిల్లా కేంద్రానికి చెందిన వ్యాపారి అంకం దేవేందర్ (52) శనివారం రాత్రి ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్నారు. దేవేందర్ స్వస్థలం పరకాల కాగా.. ములుగులో కొన్నేళ్లుగా ఐరన్ హార్డ్‌వేర్ వ్యాపారం చేస్తున్నారు. భార్య, కుమారుడు, కుమార్తె హనుమకొండకు వెళ్లగా ఎవరూలేని సమయంలో ఇంట్లో బలవన్మరణానికి పాల్పడ్డారు. దేవేందర్ ఆత్మహత్యకు కారణాలు తెలియాల్సి ఉంది.

ముమ్మరంగా ఎక్సైజ్ దాడులు

మూడు నెలల్లో 8,649 కేసులు

నివేదికను వెల్లడించిన అధికారులు

కృష్ణకాలనీ, ఏప్రిల్ 5 (ఆంధ్రజ్యోతి): గుడుంబా స్థావరాలపై ముమ్మరంగా దాడులు చేస్తూ ఈ మహమ్మారిపై ఉక్కుపాదం మోపామని వరంగల్ ఎక్సైజ్ డిప్యూటీ కమిషనర్ అంజన్‌రావు, భూపాలపల్లి జిల్లా ఎక్సైజ్ సూపరింటెండెంట్ వి. శ్రీనివాసులు తెలిపారు. మూడు నెలల్లో తీసుకున్న చర్యలపై శనివారం నివేదికను విడుదల చేశారు. భూపాలపల్లి జిల్లా పరిధిలో 2024 జనవరి నుంచి 2025 మార్చి 31 వరకు 2,882 కేసులు నమోదు చేసినట్లు వివరించారు. ఈ కేసుల నేపథ్యంలో 2,160 మందిని అరెస్టు చేశామని తెలిపారు. 22,157 లీటర్ల నాటుసారా, 4,259 కేజీల బెల్లం స్వాధీనం చేసుకున్నామని, 413 ద్విచక్ర వాహనాలను సీజ్ చేశామని పేర్కొన్నారు. 5,34085 లీటర్ల చక్కర పానకాన్ని ధ్వంసం చేశామని తెలిపారు. స్పెషల్ డ్రైవ్ నిర్వహించి 1,400 మందిని బైండోవర్ చేశామని పేర్కొన్నారు. బైండోవర్‌ను ఉల్లంఘించిన వారి నుంచి రూ. 10 లక్షల 15 వేల జరిమానా వసూలు చేసినట్లు వెల్లడించారు.







రామప్ప విశిష్టతను గైడ్‌ను అడిగి తెలుసుకుంటున్న పోలీస్ కమిషనర్ సన్‌ప్రీత్‌సింగ్

రామప్ప ఆలయాన్ని సందర్శించిన వరంగల్ సీపీ

వెంకటాపూర్, ఏప్రిల్ 5 (ఆంధ్రజ్యోతి) : ములుగు జిల్లా వెంకటాపూర్ మండలంలోని యునెస్కో గుర్తింపు పొందిన రామప్ప దేవాలయాన్ని వరంగల్ పోలీస్ కమిషనర్ సన్‌ప్రీత్‌సింగ్ కుటుంబ సమేతంగా శనివారం సందర్శించారు. ఈసందర్భంగా అర్చకులు, అధికారులు ఆయనకు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. రామలింగేశ్వర స్వామిని దర్శించుకున్న సీపీ ప్రత్యేక పూజలు చేశారు. అర్చకులు ఆయనకు పట్టువస్త్రాలు, తీర్థప్రసాదాలు అందజేశారు. అనంతరం ఆయన శిల్ప కళా సంపదను వీక్షించి అబ్బురపడ్డారు. ఆలయ విశిష్టత, చరిత్ర గురించి గైడ్‌లను అడిగి తెలుసుకున్నారు. అక్కడి నుంచి సరస్సు వద్దకు చేరుకుని బోటులో విహరించారు.

రామప్ప అభివృద్ధి పనులు పూర్తి చేయండి

▸▸ రాష్ట్ర పర్యాటక శాఖ ఎం.డి. ప్రకాశ్‌రెడ్డి



దేవాలయం ఆవరణలో అధికారులతో పర్యాటక శాఖ ఎం.డి. ప్రకాశ్‌రెడ్డి

వెంకటాపూర్, ఏప్రిల్ 5 (ఆంధ్రజ్యోతి) : మిస్ వరల్డ్ పోటీల్లో భాగంగా రామప్ప దేవాలయంలో మే 14న జరగనున్న ఈవెంట్ నేపథ్యంలో అభివృద్ధి పనులను త్వరితగతిన పూర్తి చేయాలని సంబంధిత అధికారులను రాష్ట్ర పర్యాటక శాఖ మేనేజింగ్ డైరెక్టర్ ప్రకాశ్‌రెడ్డి ఆదేశించారు. రామప్ప దేవాలయాన్ని ములుగు కలెక్టర్ టీఎస్.దివాకరతో కలిసి ఆయన శనివారం సందర్శించారు. రామప్ప ఆలయ పరిసరాలతో పాటు సరస్సు కట్టపై ఉన్న హరిత కాటేజీలను పరిశీలించారు. బోటింగ్ ప్రదేశాన్ని సందర్శించారు. కేంద్ర ప్రభుత్వం ప్రసాద్ స్కీం కింద చేపట్టిన అభివృద్ధి పనులు, మల్టీప్లెక్స్ కాంప్లెక్స్‌ను పరిశీలించారు. వివిధ అభివృద్ధి పనులను త్వరితగతిన నాణ్యతతో పూర్తి చేయాలన్నారు. ఈనెల 30 వరకు నిర్మాణ పనులను పూర్తిచేసి భవనాన్ని అప్పగించాలన్నారు. ఈ సందర్భంగా అధికారులతో మాట్లాడుతూ తెలంగాణలో మే 7 నుంచి 13 వరకు మిస్ వరల్డ్ పోటీలు జరగనున్నాయని తెలిపారు. ఇందులో మే 14న రామప్పలోనూ ప్రత్యేక కార్యక్రమం జరగనుందన్నారు. ప్రపంచ దేశాల నుంచి పోటీదారులు, ప్రతినిధులు, పర్యాటకులు రానున్న నేపథ్యంలో ఎలాంటి లోటుపాట్లు లేకుండా ఏర్పాట్లను పూర్తి చేయాలన్నారు.

ఆయనవెంట రాష్ట్ర సాంస్కృతిక శాఖ డైరెక్టర్ మామిడి హరికృష్ణ, టూరిజం శాఖ డీఈ మాణిక్యం, తెలంగాణ రాష్ట్ర కల్చరల్ డీఈ డి.హరికృష్ణ, అదనపుకలెక్టర్ సిహెచ్.మహేందర్‌జీ, రోబోట్ షో ఈవెంట్ ఆర్గనైజర్ డైరెక్టర్ యోగేష్‌కుమార్, ఏఈ నవీన్‌కుమార్, కాకతీయ హెరిటేజ్ ట్రస్టు ప్రొఫెసర్ పాండురంగారావు, జిల్లా పర్యాటక శాఖ అధికారి ఎం.శివాజీ, సేవా టూరిజం కల్చరల్ సొసైటీ జాతీయ అధ్యక్షుడు కుసుమ సూర్యకిరణ్, తదితర అధికారులు పాల్గొన్నారు. ములుగు డీఎస్పీ రవీందర్, స్థానిక ఎస్సై జక్కుల సతీష్‌ల ఆధ్వర్యంలో పోలీసులు బందోబస్తు నిర్వహించారు.

రామప్ప కీచైన్ విడుదల



రామప్ప దేవాలయం 812 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా సేవా టూరిజం కల్చరల్ సొసైటీ ఆధ్వర్యంలో రూపొందించిన కీచైన్‌ను రాష్ట్ర సాంస్కృతిక శాఖ డైరెక్టర్ మామిడి హరికృష్ణ, కాకతీయ హెరిటేజ్ ట్రస్టు ప్రొఫెసర్ పాండురంగారావు, జిల్లా టూరిజం ఆఫీసర్ ఎం.శివాజీ, సేవా టూరిజం కల్చరల్ సొసైటీ జాతీయ అధ్యక్షుడు కుసుమ సూర్యకిరణ్ విడుదల చేశారు. తెలుగు క్యాలెండర్ ప్రకారం 812 సంవత్సరాలు పూర్తి చేసుకున్న రామప్ప దేవాలయంలో ఈసారి ప్రపంచ సుందరి మండల పోటీలు కూడా జరుగుతాయని అన్నారు. రామప్పకు వచ్చే పర్యాటకులకు గుర్తుగా ఈ కీచైన్స్ అందించనున్నట్టు పేర్కొన్నారు.

బాలిక కిడ్నాప్ కలకలం

- నర్సింహులపేట పిచ్చిరాంతండాలో ఘటన
- 100కు స్థానికుల సమాచారం.. సోషల్ మీడియాలో వైరల్

నర్సింహులపేట(మహబూబాబాద్ జిల్లా), ఏప్రిల్ 5 (ఆంధ్రజ్యోతి) : ఆరేళ్ల ఓ బాలికను ఇద్దరు గుర్తుతెలియని వ్యక్తులు కిడ్నాప్ యత్నానికి పాల్పడి విఫలమైన ఘటన మహబూబాబాద్ జిల్లా నర్సింహులపేట మండల కేంద్రం శివారు పిచ్చిరాంతండాలో శనివారం కలకలం రేకెత్తింది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం... పిచ్చిరాంతండాకు చెందిన భూక్యా యాకూబ్-కల్యాణి దంపతులకు కుమారుడు, కూతురు ఉన్నారు. కూతురు హిమబిందు స్థానిక మండల ప్రజాపరిషత్ ప్రభుత్వ పాఠశాలలో 2వ తరగతి చదువుతుంది. కాగా, శనివారం బాబు జగ్జీవన్‌రామ్ జయంతిని పురస్కరించుకొని విద్యాసంస్థలకు సెలవు ఉండడంతో పిల్లలు ఇంటి వద్దనే ఉన్నారు. తల్లిదండ్రులు వ్యవసాయ పనులకు వెళ్లగా, హిమబిందు ఇంటి వద్ద ఉంది. ఈక్రమంలో ఇద్దరు గుర్తుతెలియని వ్యక్తులు ద్విచక్ర వాహనంపై వచ్చి బలవంతంగా బాలికను బైక్ ఎక్కించుకొని వెళ్తుండగా, కేకలు వేయడంతో చుట్టుపక్కల వాళ్లు గమనించి అడ్డుకునేందుకు ప్రయత్నించారు. దీంతో ఆ బాలికను అక్కడే వదిలేసి వారు పరారైనట్లు సోషల్ మీడియాలో వైరల్ అవడంతో మహబూబాబాద్ జిల్లా వ్యాప్తంగా కలకలం రేకెత్తింది. ఈ ఘటన నిజానిజాలు పోలీసులు తేల్చాల్సి ఉన్నది. ఈ విషయంపై ఎస్సై సురేష్‌ను వివరణ కోరగా.. బాలిక కిడ్నాప్ యత్నంపై స్థానికులు సమాచారం అందించారని, క్షేత్ర స్థాయిలో విచారణ జరిపి చర్యలు తీసుకుంటామన్నారు. అలాగే స్థానికులు 100కు సమాచారం అందించినట్లు పేర్కొన్నారు. ఈ ఘటన సోషల్ మీడియాలో వైరలైంది.

ఉపాధ్యాయుడి ఆత్మహత్య

- రెండో వివాహం కావడం లేదని మనస్తాపం
- స్టేషన్‌ఘన్‌పూర్ వద్ద రైలు కిందపడి మృతి
- మృతుడిది హనుమకొండ జిల్లా పులిగిల్ల



కిరణ్ (ఫైల్)

స్టేషన్‌ఘన్‌పూర్, ఏప్రిల్ 5 (ఆంధ్రజ్యోతి) : రెండో వివాహం జరగడంలేదని మనస్తాపం చెందిన ప్రభుత్వ ఉపాధ్యాయుడు మద్యానికి బానిసై ఆత్మహత్యకు పాల్పడ్డాడు. ఈ ఘటన శనివారం జనగామ జిల్లా స్టేషన్‌ఘన్‌పూర్ రైల్వేస్టేషన్ సమీపంలో చోటుచేసుకుంది. జీఆర్పీ పోలీసుల కథనం ప్రకారం... హనుమకొండ జిల్లా నడికూడ మండలం పులిగిల్లకు చెందిన ప్రభుత్వ ఉపాధ్యాయుడు (స్కూల్ అసిస్టెంట్) వల్లాగి కిరణ్(45) జనగామ జిల్లా జఫర్‌గడ్ మండలంలోని ఉప్పుగల్లు పాఠశాలకు ఆరు నెలల క్రితం బదిలీపై వెళ్లారు. 2009లో పాలకుర్తి మండల పరిధిలోని పాఠశాలలో ఉపాధ్యాయుడిగా చేరిన కిరణ్, మేనమామ కుమార్తెను 2011లో వివాహం చేసుకున్నాడు. ఆరునెలల వ్యవధిలోనే విడాకులు తీసుకున్నారు. అప్పటినుంచి తల్లి సుశీలతోకలిసి పాలకుర్తిలో కిరాయి ఇంట్లోఉంటూ ఉద్యోగంచేసుకుంటున్నాడు. తండ్రి గతంలోనే చనిపోయాడు.

కాగా, రెండో పెళ్లి కోసం కిరణ్ ప్రయత్నిస్తున్నా సంబంధం కుదరడం లేదు. దాంతో మద్యానికి బానిసయ్యాడు. ఈక్రమంలో కిరణ్ శనివారం తెల్లవారుజామున స్టేషన్‌ఘన్‌పూర్ రైల్వేస్టేషన్ సమీపంలో సికింద్రాబాద్ నుంచి కాజీపేట వైపు వెళ్తున్న గుర్తు తెలియని ట్రైన్ కిందపడి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. విషయం తెలుసుకున్న జీఆర్పీ హెడ్ కానిస్టేబుల్ రమణారెడ్డి, పీసీ నరేష్‌లు ఘటనా స్థలాన్ని పరిశీలించి మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం జనగామ ఏరియా ఆస్పత్రికి తరలించారు. మృతుడి కుటుంబ సభ్యులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

తొర్రూరులో కొత్త తరహా దొంగతనం

- కూలి పనులకంటూ బైక్ ఎక్కించుకొని బంగారం అపహరణ
- సీసీ ఫుటేజ్ ఆధారంగా పోలీసుల విచారణ
- మహబూబాబాద్ జిల్లాలో ఘటన



తొర్రూరు నుంచి ద్విచక్ర వాహనంపై వెళ్తున్న మహిళా కూలీలు

తొర్రూరు రూరల్, ఏప్రిల్ 5 (ఆంధ్రజ్యోతి): కూలి పనులకు తీసుకెళ్తామంటూ బైక్‌పై వచ్చిన వ్యక్తి.. ఓ మహిళ మెడలో నుంచి రెండు తులాల బంగారు గొలుసును అపహరించుకుపోయాడు. మహబూబాబాద్ జిల్లా తొర్రూరులో శనివారం జరిగిన ఈ కొత్త తరహా దొంగతనం కలకలం రేపుతోంది. పోలీసులు, బాధితుల కథనం ప్రకారం... తొర్రూరులోని అన్నారం రోడ్డులో ఉన్న కూలీల అడ్డా వద్దకు పట్టణ కేంద్రానికి చెందిన మూగ మహిళా కూలీ గూబ కొమురమ్మ, చింతలపల్లి గ్రామ శివారు కొమ్మనపల్లి గ్రామానికి చెందిన భూక్య సునీత పనుల కోసం వచ్చారు. గుర్తు తెలియని ఓ వ్యక్తి బైక్‌పై వచ్చి ఇద్దరు మహిళా కూలీలు కావాలనడంతో కొమురమ్మ, సునీత బైక్ ఎక్కి వెళ్లారు. మహబూబాబాద్ రోడ్డులో కొద్దిదూరం వెళ్లిన తరువాత బైక్ ఆపి తాగడానికి నీళ్లు తీసుకువస్తానని ఆ ఇద్దరు మహిళలను దింపాడు. అనంతరం ఆ ద్విచక్ర వాహనంపై వెళ్లి మరో వ్యక్తిని తీసుకొని వచ్చి గూబ కొమురమ్మ మెడలో ఉన్న రెండు తులాల బంగారు గొలుసును అపహరించుకుపోయినట్లు తెలిపారు. ఈ ఘటనపై భూక్య సునీత ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని సీసీ ఫుటేజ్ ఆధారణంగా విచారణ చేపడుతున్నట్లు సీఐ గణేష్ వివరించారు.

వ్యాపారులు నిర్లక్ష్యం వహిస్తే సహించేది లేదు

- ఎమ్మెల్యేలు మురళీనాయక్, రాంచందర్‌నాయక్



మహబూబాబాద్ మార్కెట్‌లో మొక్కజొన్నల నాణ్యతను పరిశీలిస్తున్న ఎమ్మెల్యేలు మురళీనాయక్, రాంచందర్‌నాయక్

మహబూబాబాద్ అగ్రికల్చర్, ఏప్రిల్ 5 (ఆంధ్రజ్యోతి) : మార్కెట్‌కు వచ్చిన ప్రతీ గింజను, మిర్చిని ఖరీదులు చేపట్టి కాంటాలు పూర్తి చేసి తొలకం వెంటనే పూర్తి చేయాలని, వ్యాపారులు నిర్లక్ష్యం చేస్తే సహించేది లేదని మహబూబాబాద్ ఎమ్మెల్యే భూక్య మురళీనాయక్, ప్రభుత్వ విప్, డోర్నకల్ ఎమ్మెల్యే జాటోతు రాంచందర్‌నాయక్ హెచ్చరించారు. ఇటీవల అకాల వర్షంతో యార్డులో మిర్చి, ఇతర సరుకులు తడిసిపోవడంతో రైతులు ఆందోళన చేసిన నేపథ్యంలో ఎమ్మెల్యేలు మురళీనాయక్, రాంచందర్‌నాయక్‌లు శనివారం మహబూబాబాద్ వ్యవసాయ మార్కెట్‌ను చైర్మన్ ఇస్లావత్ సుధాకర్‌తో కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా రైతులు, మార్కెట్ చైర్మన్‌తో కలిసి యార్డులో షెడ్ల పరిస్థితి, యార్డును పూర్తిగా సమీక్షించారు. మిర్చి బస్తాలు ఎలా తడిసాయని, మిర్చికి గిట్టుబాటు ధరలు వస్తున్నాయా.. అని ఎమ్మెల్యేలు చైర్మన్‌ను ప్రశ్నించడంతో ఆయన సమాధానం ఇస్తూ 500 బస్తాల వరకు తడిసిపోయాయని, వ్యాపారులను పిలిపించి ఆ రైతులకు మంచి ధర ఇప్పించడం జరిగిందని చెప్పారు. అలాగే మార్కెట్‌యార్డు స్థలం సరిపోవడం లేదని, మార్కెట్‌కు 30 ఎకరాల స్థలం కేటాయించాలని, నూతన షెడ్లను మంజూరు చేస్తే యార్డుకు వచ్చే సరుకులు తడవకుండా ఉంటాయని వారి దృష్టికి తీసుకువచ్చారు. దాంతో ఎమ్మెల్యేలు మాట్లాడుతూ కాంటాలువేసే సమయంలో రైతులు మోసపోకుండా ఉండాలని, ప్రస్తుతం మిర్చి సీజన్ ఉండడంతో వేల సంఖ్యలో బస్తాలు వస్తున్నాయని, రైతులకు ఇబ్బందులు కలుగకుండా సమస్యలు వస్తే వెంటనే పరిష్కరించే విధంగా రైతులకు చైర్మన్‌తో పాటు మార్కెట్ అధికారులు అందుబాటులో ఉండాలని ఎమ్మెల్యేలు సూచించారు.



WANTED
★ Wanted Marketing Boy and Receptionist, to work in a reputed Diagnostics Centre, Hnk & Wgl. With Good Communication Skills. Contact : 9676042002, 9700288200, 9393113929.
AJW-7648

WANTED
★ Wanted Marketing PRO'S for Reputed Degree College, Hanamakonda. Contact : 8801220067, 9676481370
AJW-217385

WANTED
★ Wanted GNM & BSC Nursing Staff MBBS Doctors (DMO) For a Hospital. Contact : 8247478016, 9000282025, 9390672891
AJW-237204

WANTED
★ మా వద్ద సోలార్ ప్యానెల్స్ ఇన్‌స్టాల్ చేయుటకు అనుభవం గల టెక్నీషియన్ అర్జెంటుగా కావలెను. సం॥ప్ర॥ 9849608214, 9032209690.
AJW-237121

WANTED
★ HNK, చౌరస్తా, Opp: విజయ టాకీస్ (Old) కాకతీయ సూపర్ స్పెషాలిటీ దంత వైద్యశాలలో పనిచేయుటకు 10th, Inter, డిగ్రీ పాస్ (or) ఫేల్ అయిన యువతులు కావలెను. సం॥ప్ర॥ 9949158015, 9391142376
AJW-237121

WANTED
★ మడికొండ (ధర్మసాగర్) దగ్గరలో ఉన్న పెట్రోల్ బంక్‌లో పనిచేయుటకు మంచి ఉత్సాహవంతులైన వర్కర్స్ కావలెను. సెల్ : 8247771016, 8247771525.
AJM-12942

WANTED
★ జూన్‌లో ప్రారంభమయ్యే మా భారతీయ డే-కేర్, ప్లే స్కూల్, నర్సరి-2nd కి అడ్మిషన్లు జరుగుతున్నవి. 27సం॥ల వ్యాపార దృష్టి లేని స్కూల్ క్లర్క్ /ఆయా/ వాచ్‌మన్ కావలెను. సం॥ప్ర॥ 8801066232
AJW-237152

WANTED
★ శివకార్తికేయ హోంకేర్ నందు వృద్ధులను / పేషంట్స్‌ని / పిల్లలను చూసుకొనుటకు ఇంటి పని / వంట పనిచేయుటకు వర్కర్స్ / నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం. జీతం: 18K. Ph: 99120 11499, 99120 11899.
AJH-003137

WANTED
★ శ్రీ సాయిరాం హోమ్ కేర్ హైదరాబాద్‌లో బేబి కేర్, పేషెంట్ కేర్, ముసలి వాళ్ళను చూసుకొనుటకు ఆయాలు, నర్సులు & ఇంటిపని, వంటపనికి మనుషులు కావలెను. జీతం: 18,000/- : 9949094607, 9908454607
AJB-47

అర్జెంటుగా కావలెను
★ తొర్రూర్ మెయిన్ రోడ్డులో అంబేడ్కర్ విగ్రహం నుండి బస్ డిపో వరకు 50 నుండి 100 గజాలు ప్లాటు (ఖాళీ స్థలం) అర్జెంటుగా కావలెను. పూర్తి వివరాలకు సం॥ప్ర॥ 9346630520, 8125808933
AJW-237121

పనిమనిషి కావలెను
★ ఇద్దరు మనుషులకు ఇంట్లో పనిచేయుటకు ఆడ పనిమనిషి కావలెను. Time : 8:00 am to 1:00 pm వరకు Add : స్టేషన్ రోడ్, విజయలాడ్జ్, సునీల్ థియేటర్ మధ్యలో వయస్సు : 50 సం॥లోపు సం॥ప్ర॥ 9849018258
AJW-237122

ప్రతి నాలుగు లైన్ల క్లాసిఫైడ్ ప్రకటనకు రూ. 250/- మాత్రమే. అదనపు లైనుకు రూ. 45/-
గమనిక : మీరు ఇచ్చే ప్రతీ ప్రకటనలకు 5% GST అదనంగా చెల్లించవలెను.

TO-LET COMMERICAL

14,000 S.Ft. Commercial Place for Lease. Preference for Schools, Colleges, Hospitals & Offices etc..
80 ft Road, Kotthawada Towards Auto Nagar, Near Pocham Maidam Warangal
9581642073 +1 2245585634

కావలెను
★ హన్మకొండలోని రాజరాజేశ్వర మెడికల్ షాపులో పనిచేయుటకు అనుభవజ్ఞులైన ఫార్మసిస్టులు కావలెను. సం॥ప్ర॥ 8978682562, 995932473
AJW-5793

కావలెను
★ పార్ట్‌టైమ్, జాబ్ ఇంట్లో స్మార్ట్‌ఫోన్‌తో వెంచురా సెక్యూరిటీలో పెట్టుబడి పెట్టి ట్రేడింగ్ చేస్తూ అధిక డబ్బులు సంపాదించుకొను వారు M/F కావలెను. ఇంగ్లీష్ చదవడం వస్తే చాలు ఉచిత సమాచారం కోసం సం॥ప్ర॥ 9963193090
AJW-5792

PLOT FOR SALE
★ HNK, గోపాల్‌పూర్, అరుణోదయ కాలనీ, రోడ్ నెం-1లో 215 చ॥గ॥ ప్లాటు (E/F) అమ్మబడును. సం॥ప్ర॥ 9154856621, 8639645305
AJW-226499

PLOT FOR SALE
★ 1 గుంట 6,05,000/- ఇస్తూ ప్రతి నెల 10,000చొప్పున 60 నెలలు కిస్తీలలో కట్టుకోగలరు. మీ ప్లాట్ ఎప్పుడు అమ్మిన కంపెనీ తీసుకోబడును వివరాలు కోసం వెంటనే కాల్ చేయండి. సం॥ప్ర॥ 9160127942
AJW-237122

PLOTS FOR SALE
★ LRS ప్రొసీడింగ్స్‌తో 300 గజాలు తూర్పు ఫేసింగ్ GWMC # 28-5-474/1 ఒక రూము పర్మిషన్‌తో వేసి ఇంటి పన్ను చెల్లిస్తున్న, చుట్టూ 6 ఫీట్ల కాంపౌండ్ వాల్ కట్టి గేటు పెట్టిన Property అమ్మబడును. సం॥ప్ర॥ 9395561655
AJW-237119

PLOTS FOR SALE
★ ములుగు రోడ్ దగ్గరలో ఉన్న ఆరేపల్లి NSR & ప్రతిమ హాస్పటల్ దగ్గరలో మరియు పరిసర ప్రాంతంలో 30 కిలోమీటర్స్ లోపు ప్లాట్స్ మరియు వ్యవసాయ భూములు,ఇండ్లు,అపార్ట్‌మెంట్స్ అమ్మబడును/కొనబడును. సం॥ప్ర॥ 9281141001.
AJW-4072

HOUSE FOR SALE
★ HNK, రెవెన్యూ కాలనీ, ఫేజ్-2, నార్త్ ఈస్ట్ ఫేసింగ్, 2 వైపుల కార్నర్ రోడ్ గల, H.No : 1-7-110, 106 గ॥ల పాత ఇల్లు అమ్మబడును. ధర 40 లక్షలు. సం॥ప్ర॥ 9908539392
AJW-237121

HOUSE FOR SALE
★ HNK, రెడ్డికాలనీ, రోడ్ నెం-2 లో 220 చ॥గ॥ల 4 రూముల ఇల్లు అమ్మబడును. సం॥ప్ర॥ 7396766884
AJW-237121

HOUSE FOR SALE
★ హనుమకొండ సుబేదారి అలీపుర 276 చ॥గజాలలో నిర్మించిన 2, G+1 Individual Buildings అమ్మబడును. 2 CR Final Rate Contact : 9866574896
AJW-237202

HOUSE FOR SALE
★ KU'X' Road, Tata Motors Dream Land ఫంక్షన్ హాల్ ఎదురుగా, అక్షర కాలని మేయిన్ రోడ్‌కు 200 చ॥గ॥లలో G+2 నూతనంగా నిర్మించబడుతున్న, అన్ని వసతులు గల ఇండిపెండెంట్ ఇల్లు అమ్మబడును.సం॥ప్ర॥ 9849007864
AJW-217368

HOUSE FOR SALE
★ హన్మకొండ, బాలసముద్రం డిస్ట్రిక్ట్ లైబ్రరీ దగ్గర 28x73=227 చ॥గ॥ ఉత్తరం 80 ఫీట్ల రోడ్ మరియు పాత బిల్డింగ్‌తో సహా అమ్మబడును. సం॥ప్ర॥ 7396946530
AJW-237105

ప్రకటనల కొరకు సంప్రదించండి
హన్మకొండ 9985400013 8978510273 9985411677
వరంగల్ 9985406150 9985408173
జనగామ 9866431354
మహబూబాబాద్ 9985418040
తొర్రూర్ 9985418040
నర్సంపేట 9985418040
భూపాలపల్లి 9985401232
పరకాల 9985401232

పాఠకులకు ముఖ్య గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో నిజానిజాలు క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు ప్రకటించిన లేదా ప్రచురించిన క్లెయిమ్‌లతో ఆంధ్రజ్యోతి సంస్థకు ఏ విధమైన సంబంధం లేదు. ప్రకటనలకు సంబంధించి పాఠకులు బ్యాంక్ అకౌంట్ల ద్వారా/ఇతరత్రా సమ్మించబడిన /క్లెయిమ్స్‌కు, చట్ట వ్యతిరేక మోసాలకు ప్రకటనదారునితో జరుపబడు లావాదేవీలకు ఆంధ్రజ్యోతి సంస్థ/యాజమాన్యం ఎటువంటి బాధ్యత వహించదు. పాఠకులు ఈ విషయాన్ని ముఖ్యంగా గమనించగలరు.
మేనేజర్ - ఏడివిటి

SHOP FOR SALE
★ Shutter for Sale at Shapurji Complex, Ground Floor, Shop No-18, 360 Sft 12x30 Size East Face, Opp : Police Station, Kazipet. Contact : 9000935789
AJW-217363

TO-LET
★ హన్మకొండ, కాకాజీకాలని, దీపక్‌టవర్స్ అపార్ట్‌మెంట్‌లో 1st FLOOR, 2BHK ఫ్లాట్ కిరాయికి ఇవ్వబడును. సం॥ప్ర॥ 8801942001, 7702484509
AJW-5788

TO - LET
★ #1-7-1589 శ్రీనివాసనగర్, కాళోజీ కళాక్షేత్రం వెనకాల, హనుమాన్ టెంపుల్ ఎదురుగా 1st floor 2BHK for family, Rent Rs.8,500/- 24/7 Water & అన్ని వసతులు కలిగిన ఇల్లు కిరాయికి ఇవ్వబడును. సం॥ప్ర॥ 9395561655
AJW-226235

TO-LET
★ సుమారు 4000 Sq.Ft గల ఖాళీ Hall 1st Floor with Lift కిరాయికి ఇవ్వబడును. Add: Banana Bhavan, Station Road-Warangal, Opp : Grand Gayathri Hotel, Railway Station & Bus stand నుండి Two Minutes walK . Cell.No : 9849018258.
AJW-237116

ట్రైనింగ్
★ JCI వారి 2 రోజుల పబ్లిక్ స్పీకింగ్ కార్పొరేట్ ట్రైనింగ్ (ఏప్రిల్ 12 మరియు 13) కి హాజరై సర్టిఫికేట్ పొంది మంచి వక్త / స్పీకర్ గా తయారవండి. 30 సీట్స్, తక్కువ ఫీజు, హనుమకొండ. సం॥ప్ర॥ 9491818630
AJW-226341

మహిళలకు శుభావర్త
★ శ్రీ శైలి బ్యూటీ పార్లర్ లో ఫ్రీ బ్యూటీషియన్ కోర్సు గవర్నమెంట్ సర్టిఫికేట్‌తో నేర్పించబడును. టైలరింగ్, మగ్గం వర్క్, మెహిందీ 5 వెలకే, with సర్టిఫికేట్‌తో నేర్పబడును. సం॥ప్ర॥ 9989060668
AJW-226339

టూర్స్ & ట్రావెల్స్
★ 7 జ్యోతిర్లింగాలు, 8 రాష్ట్రాలు, కాశీ, అయోధ్య, పూరీజగన్నాథ్, ఉజ్జయిని, భీమశంకర్, షిర్డి, ఉదయం టిఫిన్, 2పూటల భోజనం స్లీపర్ 23,000/-, సిట్టింగ్ 20,000/- శ్రీరామ నవమి తర్వాత బస్సు బయలుదేరును. సం॥ప్ర॥ 9949758499
AJW-226098

HEALTH CARE
★ ఆత్మీయ రిహాబ్ సెంటర్ నందు న్యూరో రిహాబిలిటేషన్, ట్రామాకేర్, వృద్ధుల సంరక్షణ, ట్రాకాయోస్టమి తదనంతర సేవలు, క్యాన్సర్ చికిత్స, క్రిటికల్ గాయాల సంరక్షణ, బెడ్ సోర్స్ డ్రెస్సింగ్ చేయబడును..శ్రీలక్ష్మి ivf సెంటర్ అంబేద్కర్ సర్కిల్.HNK. 9440325526, 7288069222.
AJM-13254

CHANGE OF NAME
★ I, MALLA REDDY CHALLA, H.No: 2-23, Jeelugula, Elkathurthy, Hanumakonda, T.G, Have Changed my minor Daughter Name from **HASINI REDDY CHALLA (Old Name) to HASINI CHALLA (New Name)** in all my minor Daughter Records.
AJW-237120

CHANGE OF NAME
★ I, PRAGATHI CHALLA, H.No: 2-23, Jeelugula, Elkathurthy, Hanumakonda, T.G, Have Changed my Name from **PRAGATHI CHALLA (Old Name) to PRAGATHI REDDY CHALLA (New Name)**, W/o. MALLA REDDY CHALLA in all my Records
AJW-237120

CHANGE OF NAME
★ **I, PRAGATHI KUNDURU(Old Name)**, H.No: 2-23, Jeelugula, Elkathurthy, Hanumakonda, T.G, Have Changed my Name from **PRAGATHI KUNDURU (Old Name) to PRAGATHI REDDY CHALLA (New Name)**, W/o. MALLA REDDY CHALLA in all my Records
AJW-237120

రైతు కూడా సైనికుడే..

- అన్నదాతలు చనిపోతే పట్టించుకోరా?
- రెవెన్యూ, ఐటీడీఏ అధికారులపై జాతీయ ఎస్టీ కమిషన్ సభ్యుడు హుస్సేన్‌నాయక్ అసహనం
- మొక్కజొన్న బాధిత కుటుంబాలకు పరామర్శ
- మోసగించిన విత్తన కంపెనీలపై చర్యలు తీసుకుంటామని హామీ



సమావేశంలో మాట్లాడుతున్న హుస్సేన్‌నాయక్

వెంకటాపురం, ఏప్రిల్ 5 (ఆంధ్రజ్యోతి): దేశానికి రైతు కూడా సైనికుడి లాంటి వాడేనని జాతీయ ఎస్టీ కమిషన్ సభ్యుడు జాటోత్ హుస్సేన్ నాయక్ అన్నారు. అలాంటి రైతులు చనిపోతే కనీసం పట్టించుకోరా? అని ప్రశ్నించారు. మండలంలోని చిరుతపల్లిలో మొక్కజొన్న బాధిత రైతు కుటుంబాలను ఆయన శనివారం పరామర్శించారు. గత నెలలో చిరుతపల్లిలో నకిలీ విత్తనాలతో మొక్కజొన్న పంట వేసి నష్టపోయి ఆత్మహత్య చేసుకున్న మధు, చందర్‌రావు కుటుంబాలను ఆయన పరామర్శించారు. బాధిత కుటుంబ సభ్యులు తమకు జరిగిన నష్టాలు, అవమానాలను కన్నీటిపర్యంతమవుతూ ఆయనకు వివరించారు. మొక్కజొన్న తిని పక్షవాతం వచ్చి మంచం మీద ఉన్న వృద్ధురాలిని పరామర్శించారు. అనంతరం హుస్సేన్‌నాయక్ మాట్లాడుతూ ఏజెన్సీ ప్రాంతమైన వెంకటాపురం మండలంలో అమాయక ఆదివాసీ, దళితులను అడ్డం పెట్టుకుని మొక్కజొన్న కంపెనీలు వేలాది కోట్లు దండుకుంటున్నాయని అన్నారు. నకిలీ విత్తనాలను అమాయక రైతులకు అంటగడుతూ లక్షలాది రూపాయలు పెట్టుబడి పెట్టి నష్టపోయారని తెలిపారు. నకిలీ విత్తనాలను అంటగట్టిన ఆర్గనైజర్లపై కచ్చితంగా చర్యలు తీసుకుంటానని పేర్కొన్నారు. ఎస్టీ కమిషన్ ఇక్కడికి వచ్చే వరకు కూడా ఏ అధికారులు గ్రామాల్లో పర్యటించకపోవడం దారుణమని అన్నారు. సంబంధిత విత్తన కంపెనీలను సీజ్ చేసేందుకు చర్యలు తీసుకుంటామని ఆయన హామీ ఇచ్చారు. 'పోయిన ప్రాణాలను తీసుకురాలేను కానీ బాధిత కుటుంబాలకు అన్నివిధాలుగా అండగా ఉంటాను' అని హామీ ఇచ్చారు.



ఆత్మహత్య చేసుకున్న రైతు చందర్‌రావు భార్యతో మాట్లాడుతున్న హుస్సేన్ నాయక్

రెవెన్యూ, ఐటీడీఏ అధికారుల తీరుపై అసహనం

చిరుతపల్లిలో మొక్కజొన్న రైతుల బాధిత కుటుంబాలను పరామర్శించిన అనంతరం సుమారు 25 శాఖల అధికారులతో హుస్సేన్‌నాయక్ సమావేశమయ్యారు. ముందుగా ఆయన బాబూ జగ్జీవన్‌రామ్ జయంతి సందర్భంగా చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆదివాసీ గిరిజన సంఘాల నాయకులు కొర్సా నర్సింహమూర్తి, వాసం నాగరాజు, ఉయిక శంకర్ తదితరులు ఏజెన్సీలో జరుగుతున్న అవినీతి, అక్రమాలపై ఆయనకు వివరించే ప్రయత్నం చేశారు. వలస గిరిజనేతరులు ఇక్కడికి వచ్చి తమకు సంక్రమించే భూములను సైతం లాక్కుంటున్నారని, ప్రభుత్వ పథకాలు తమ దరిచేరకుండా చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. మొక్కజొన్న కంపెనీ ఆర్గనైజర్లు తమను భయభ్రాంతులకు గురిచేస్తున్నారని, వారిపై పీడీయాక్టు కేసులు పెట్టాలని విన్నవించారు. ఐటీడీఏ అధికారులు సైతం ఏజెన్సీ ప్రాంత అభివృద్ధికి తోడ్పాటు అందించడంలో విఫలమయ్యారని హుస్సేన్‌నాయక్ దృష్టికి తీసుకెళ్లారు. అనంతరం హుస్సేన్‌నాయక్ మాట్లాడారు. ఏజెన్సీ ప్రాంతంలో ఇంత జరుగుతున్నా రెవెన్యూ, ఐటీడీఏ, వ్యవసాయ శాఖ, ఇతర శాఖల అధికారులు ఏం చేస్తున్నారని మండిపడ్డారు. ఏజెన్సీలో క్షేత్రస్థాయి మొదలుకుని జిల్లాస్థాయిలో ఉన్న రెవెన్యూ అధికారుల పనితీరు సరిగా లేదని అసహనం వ్యక్తం చేశారు. నిజాయితీగా పనిచేయని అధికారులను తక్షణమే మార్చాలని సంబంధిత జిల్లా అధికారులకు సూచించారు. రానున్న రోజుల్లో నకిలీ విత్తనాలు సరఫరా చేసిన కంపెనీలపై కేసులు వేస్తామని ఆయన చెప్పారు. పంట నష్టపోయిన రైతుల వివరాలు సేకరించిన అధికారులు ఇప్పటివరకు ఎలాంటి చర్యలు తీసుకున్నారని, ఆదివాసీ గిరిజనులు నష్టపోతున్న క్రమంలో జిల్లా యంత్రాంగం ఏం చర్యలు తీసుకుందని ప్రశ్నించారు. ఇప్పటికైనా జిల్లా వ్యాప్తంగా నష్టపోయిన రైతుల వివరాలను సేకరించి తక్షణమే నష్టపరిహారం అందించే విధంగా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. నామమాత్రంగా నష్టపరిహారం చెల్లించకుండా పూర్తి స్థాయిలో చెల్లించాలని డిమాండ్ చేశారు.


కలెక్టర్ టీఎస్.దివాకర మాట్లాడుతూ మండలంలో మొక్కజొన్న పంటవేసి నష్టపోయిన రైతుల వివరాలను సేకరించామన్నారు. విత్తనాలు పంపిణీ చేసిన కంపెనీ యజమానులతో పలు దఫాలుగా చర్చలు జరిపి నష్టపరిహారం చెల్లించే విధంగా చర్యలు తీసుకుంటున్నామని వివరించారు. రైతులెవరూ ఆందోళన చెందవద్దని, పూర్తిస్థాయిలో నష్టపరిహారం చెల్లించే విధంగా చూస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఏటూరునాగారం ఐటీడీఏ పీవో చిత్రమిశ్రా, ములుగు ఆర్డీవో వెంకటేశ్, తహసీల్దార్ లక్ష్మీరాజయ్య, జిల్లా సివిల్‌సప్లయ్ అధికారి ఫైజల్ హుస్సేన్, విద్యుత్ శాఖ అధికారి నాగేశ్వర్‌రావు, వ్యవసాయ శాఖ అధికారి శ్రీధర్, బీజేపీ రాష్ట్ర ఎగ్జిక్యూటివ్ మెంబర్ కుంజా ధర్మారావు, జిల్లా అధ్యక్షుడు సిరికొండ బలరాం, కొత్తగూడెం జిల్లా అధ్యక్షుడు బైరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, భద్రాచలం నియోజకవర్గ కన్వీనర్ త్రినాథరావు, ఎస్టీ మోర్చా రాష్ట్ర కార్యదర్శి సురేందర్, నాయకులు స్వరూప, కిషోర్, రాజు నాయక్, జగపతిబాబు, రఘురాం, త్రినాథరావు పాల్గొన్నారు.

రావి ఆకులపై రాముడి చిత్రాలు

- చాక్‌పీస్‌పై 'జై శ్రీరాం' అక్షరాలు
- గురుకుల విద్యార్థిని అమూల్య ప్రతిభ



ఇనుగుర్తి, ఏప్రిల్ 5 (ఆంధ్రజ్యోతి): శ్రీరామ నవమిని పురస్కరించుకొని ఇనుగుర్తి సాంఘిక సంక్షేమ బాలిక గురుకుల పాఠశాలకు చెందిన తొమ్మిదో తరగతి విద్యార్థి కె.అమూల్య తన సూక్ష్మకళను ప్రదర్శించారు. రావి ఆకులపై శ్రీరాముడి చిత్రాలను, చాక్‌పీస్‌పై 'జై శ్రీరాం' అక్షరాలను చెక్కి శనివారం పాఠశాలలో ప్రదర్శించడం అందరినీ ఆకర్షించింది. విద్యార్థిని సూక్ష్మకళా నైపుణ్యాన్ని ప్రిన్సిపాల్ జయశ్రీ, ఉపాధ్యాయ బృందం ప్రత్యేకంగా అభినందించారు.



చాక్‌పీస్‌పై చెక్కిన 'జై శ్రీరాం' అక్షరాలు



రావి ఆకుపై రాముడి చిత్రం

పరిహారంతోనే పంచాయితీ

- కొలిక్కిరాని మామునూరు ఎయిర్‌పోర్టు భూసేకరణ
- పరిహారంపై స్పష్టత రాకపోవడంతో రైతుల వెనుకంజ
- ఎకరానికి రూ.2 కోట్లకు డిమాండ్.. రూ.60 లక్షలలోపే అధికారుల మొగ్గు
- సీఎం చొరవతో సమస్య పరిష్కారం అవుతుందంటున్న ఓరుగల్లు వాసులు

(ఆంధ్రజ్యోతి ప్రతినిధి, వరంగల్)


వరంగల్ ఎయిర్‌పోర్టుకు చకచకా అనుమతులు వచ్చినా.. భూసేకరణకు అడుగులు ముందుకు పడటం లేదు. విమానాశ్రయానికి కావాల్సిన 253 ఎకరాల భూమిని సేకరించేందుకు రెవెన్యూ అధికారులు సర్వే పూర్తి చేసినప్పటికీ రైతులకు చెల్లించే పరిహారం కొలిక్కిరావటం లేదు. ఎకరాకు రూ. 2 కోట్లతో పాటు నిర్వాసిత కుటుంబంలో ఒకరికి ఉద్యోగం ఇవ్వాలని రైతులు డిమాండ్ చేస్తుండగా ఇచ్చే పరిస్థితి కనబడడం లేదు. దీంతో భూసేకరణపై పలు దఫాలుగా రైతులతో చర్చలు జరిపినప్పటికీ కొలిక్కి రాకపోవటంతో విమానాశ్రయం నిర్మాణ పనుల్లో జాప్యం జరుగుతోంది.

కొలిక్కిరాని భూసేకరణ

వరంగల్ ఎయిర్‌పోర్టుకు కావాల్సిన అనుమతులన్నీ దాదాపుగా వచ్చేసినప్పటికీ కీలకమైన భూసేకరణ అంశమే తేలటం లేదు. మామునూరులో ఇప్పటికే 669ఎకరాల భూమి ఎయిర్‌పోర్టు ఆధీనంలో ఉంది. అయితే ఇప్పుడున్న రన్‌వేను విస్తరించటంతో పాటు టెర్మినల్ బిల్డింగ్, ఎయిర్‌ట్రాఫిక్ కంట్రోల్ (ఏటీసీ), నేవిగేషన్ ఇన్‌స్ట్రుమెంట్ ఇన్‌స్టలేషన్ నిర్మాణాలు చేపట్టేందుకు ఎయిర్‌పోర్టుకు మరో 253 ఎకరాల భూమి అవసరంగా ఏఏఐ గుర్తించింది. దీంతో నవంబరు 17వ తేదీన ప్రభుత్వం రూ.205కోట్ల నిధులు కేటాయిస్తూ జీవో విడుదల చేసింది. ఖిలా వరంగల్ మండలం పరిధిలోని గుంటూరుపల్లి, నక్కలపల్లి, గాడిపల్లి గ్రామాల్లో 233 మంది రైతుల నుంచి 253 ఎకరాల భూమిని సేకరించేందుకు అధికారులు సర్వే పూర్తి చేశారు. ఇందులో వ్యవసాయ, అసైన్డ్ భూములతో పాటు లేఅవుట్ ప్లాట్లు, 13 నివాస గృహాలు కూడా ఉన్నాయి. దీనికి సంబంధించి మంత్రి కొండా సురేఖ, వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య, పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్‌రెడ్డి, వర్ధన్నపేట

విమానాశ్రయానికి గ్రీన్ సిగ్నల్

వరంగల్ ఎయిర్‌పోర్టుకు అన్ని అనుకూలతలు ఉన్నాయని ఫిబ్రవరి 28న ఎయిర్‌పోర్టు ఆథారిటీ ఆఫ్ ఇండియా (ఏఏఐ) ప్రకటించింది. అలాగే ఎయిర్‌పోర్టుకు అడ్డంకిగా ఉన్న 150కిలో మీటర్ల నిబంధనపై హైదరాబాద్ ఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్టు లిమిటెడ్ (హెచ్‌ఐఏఎల్)తో రాష్ట్ర ప్రభుత్వం చర్చించింది. హెఐఏఎల్‌ను ఒప్పించటంతో పాటు ఏఏఐతో నో అబ్జెక్షన్ సర్టిఫికెట్ ఇప్పించింది. ఇక ఓఎల్‌ఎస్ సర్వే, సాయిల్ టెస్టింగ్‌తో పాటు వివిధ సర్వే సంస్థల నివేదికలతో పాటు టెక్నో ఎకనామికల్ ఫీజిబిలిటీ స్టడీ రిపోర్టును ఎయిర్‌పోర్టు ఆథారిటీ ఆఫ్ ఇండియా (ఏఏఐ)పూర్తి చేసి గత 2023 జూలై 7వ తేదీన కేంద్ర ప్రభుత్వానికి నివేదికలు ఇచ్చింది. జియాజికల్ సర్వేతో పాటు స్కై అండ్ ల్యాండ్ సర్వే చేపట్టారు. వరంగల్ ఎయిర్‌పోర్టు నుంచి అంతర్జాతీయ స్థాయిలో విమానాలు నడిపేందుకు అనుకూలంగా ఉందని సర్వే రిపోర్టులు రావటంతో ఏఏఐ వరంగల్‌లో ఎయిర్‌పోర్టు నిర్మాణానికి గ్రీన్‌సిగ్నల్ ఇచ్చింది.



గాడిపల్లి గ్రామంలోని సర్వే నెంబరు 40/ఏ భూమికి మార్కెట్ విలువ రూ.6 లక్షలు, ఇదే గ్రామంలో సర్వే నెంబరు 78కి మార్కెట్ విలువ రూ.40.66 లక్షలు చూపిస్తున్న దృశ్యం

ఎమ్మెల్యే కేఆర్.నాగరాజు, వరంగల్ జిల్లా కలెక్టర్ సత్యశారద రైతులతో పలు మార్లు సమావేశాలు నిర్వహించారు. పరిహారం విషయంలో రైతులు పట్టుబడుతున్నారు. తొలుత తమకు భూమికి బదులు భూమి ఇవ్వాలని రైతులు డిమాండ్ చేశారు. అయితే ఇది సాధ్యమయ్యే పని కాదని, మార్కెట్ విలువకు అనుగుణంగా ధరలు చెల్లిస్తామని చెప్పి అధికారులు సర్వే పూర్తి చేశారు. చివరిగా గత గురువారం కలెక్టర్ కాన్ఫరెన్స్ హాల్‌లో రైతులతో జిల్లా కలెక్టర్‌తో పాటు అడిషనల్ కలెక్టర్ సంధ్యారాణి, ఆర్డీవో సత్యపాల్ తదితరులు చర్చించారు. భూమికి బదులు భూమి ఇవ్వకుంటే తమకు ఎకరాకు రూ.2కోట్ల పరిహారంతో పాటు ప్రభుత్వం నిర్వాసిత కుటుంబంలో ఒకరికి ఉద్యోగం ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నారు. అయితే ఎకరాకు రూ.30లక్షల వరకు చెల్లించేందుకు అధికారులు రైతులను ఒప్పించే ప్రయత్నం చేశారు. అయితే రైతులు పట్టువీడకపోవటంతో చివరకు ఏరియాను బట్టి భూమికి రూ.60లక్షల వరకు చెల్లించేందుకు ముందుకు వచ్చినప్పటికీ రైతులు ఒప్పుకోవటం లేదు.

భారీగా తేడాలు

మామునూరు ఎయిర్‌పోర్టు పరిధిలోని గ్రామాలన్నీ కూడా గ్రేటర్ పరిధిలో ఉన్నాయి. అయితే రెవెన్యూ అధికారుల నిర్లక్ష్యమో లేక ఉద్దేశపూర్వకంగానో గానీ.. ఎయిర్ పోర్టు పరిధిలోకి వచ్చే చాలా భూముల మార్కెట్ విలువలో వ్యత్యాసాలు ఉన్నాయని రైతులు ఆరోపిస్తున్నారు. మామునూరు ఎయిర్ పోర్టు కోసం 2008 నుంచి పలుమార్లు భూముల సర్వే నిర్వహిస్తున్నారు. 2020లో కూడా గత బీఆర్‌ఎస్ ప్రభుత్వం గాడిపల్లి, నక్కలపల్లి, గుంటూరుపల్లి గ్రామాల్లో భూముల సర్వే నిర్వహించింది. తాజాగా 2025 మార్చిలో కూడా భూముల సర్వే నిర్వహించారు. అయితే గాడిపల్లి గ్రామంలోని సర్వే నెంబరు 40/ఏ భూమికి మార్కెట్ వాల్యూ రూ.6లక్షలు ఉండగా, ఇదే గ్రామంలో సర్వే నెంబరు 78కి మార్కెట్ వాల్యూ రూ.40.66లక్షలు ఉంది. భూముల ధరల్లో భారీగా తేడాలు ఉండటంపై రైతులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఎన్నాళ్లున్నప్పటికీ తమ భూములను ఎయిర్‌పోర్టుకి ఇవ్వాల్సిందేనని, అందుకే రెవెన్యూ అధికారులు భూముల మార్కెట్ ధరను తక్కువ నిర్ణయించారని ఆరోపిస్తున్నారు. పూర్వం నుంచి భూమినే నమ్ముకుని బతుకుతున్నామని, ఇదికూడా పోతే ఎలా బతకాలని ప్రశ్నిస్తున్నారు. అయితే రైతులు పరిహారం విషయంలో పెడుతున్న డిమాండ్లపై అధికారులు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లినట్లుగా సమాచారం.

ఎయిర్‌పోర్టు పనుల్లో జాప్యం

భూసేకరణ కొలిక్కిరాకపోవటంతో ఎయిర్‌పోర్టు నిర్మాణ పనుల్లో కూడా జాప్యం జరుగనుంది. ప్రస్తుతం మామునూరులో ఉన్న పాత 1.8కి.మీ రన్‌వేను అంతర్జాతీయ స్థాయిలో విమానాలు నడిపించేందుకు అనుకూలంగా ఉండేలా 3.9కి.మీలకు పెంచాలని ఏఏఐ అధికారులు సూచించారు. ఇప్పటికే పైలట్, సిబ్బంది, టెర్మినల్స్‌తో పాటు సుమారు 694ఎకరాల వరకు భూమి ఉంది. మిగతా 253 ఎకరాల భూమిని కేటాయిస్తే ఎయిర్‌బస్‌లను నడిపించేలా రన్‌వేను నిర్మించవచ్చని ఏఏఐ అధికారులు ప్రభుత్వానికి సూచించారు. ఈ నెలఖారులోగా భూసేకరణ పూర్తిచేస్తే మే నెలలో విమానాశ్రయం పనులు మొదలయ్యే అవకాశం ఉంది. ఇప్పటికే కేంద్ర విమానయాన మంత్రిత్వ శాఖ వరంగల్ ఎయిర్‌పోర్టు నిర్మాణానికి సుమారు రూ.450కోట్ల వరకు నిధులు కేటాయించింది. భూసేకరణ పూర్తయితే పనులు చేపట్టేందుకు ఏఏఐ సిద్ధంగా ఉంది. మొత్తానికి భూసేకరణపై సీఎం రేవంత్‌రెడ్డి ప్రత్యేక చొరవ తీసుకుని రైతులకు న్యాయబద్ధంగా పరిహారం చెల్లించి, సమస్యను సానుకూలంగా పరిష్కరించాలని ఓరుగల్లువాసులు విజ్ఞప్తి చేస్తున్నారు.

ఓటరు నమోదు.. నిరంతరం

18 ఏళ్లు నిండితే అర్హులు » ఆన్‌లైన్‌లో దరఖాస్తులు

వర్ధన్నపేట, ఏప్రిల్ 5 (ఆంధ్రజ్యోతి) : త్వరలోనే స్థానిక సంస్థలకు నోటిఫికేషన్ రానుంది. ఎన్నికల సంఘం ఓటరు నమోదును నిరంతర ప్రక్రియగా చేసింది. ఎన్నికల నోటిఫికేషన్ నాటికి కటాఫ్ తేదీని ఖరారు చేసి తుది ఓటరు జాబితాను ప్రకటించనుంది. ఈ నేపథ్యంలో వీలైనంత త్వరగా యువత ఓటరుగా నమోదు చేసుకోవడమే మేలు.

నిరంతర ప్రక్రియ

గతంలో ఓటర్ల నమోదుకు జనవరి 1వ తేదీ మాత్రమే ప్రామాణికంగా తీసుకునేవారు. ఆ తేదీ నాటికి 18 ఏళ్లు నిండిన వారికి ఓటర్లుగా అర్హత లభించేది. ప్రస్తుతం ఆ విధానానికి స్వస్తి పలికారు. జనవరి 1, ఏప్రిల్ 1. జూలై 1, అక్టోబర్ 1 తేదీలను ప్రామాణికంగా తీసుకోవాలని ఎన్నికల సంఘం నిర్దేశించింది. జాబితాలో లాజికల్ పొరపాట్లు, డెమోగ్రాఫిక్ పొరపాట్లను పూర్తిస్థాయిలో సవరించాలని అధికారులను ఆదేశించింది.

ఓటరు నమోదుకు మార్గదర్శకాలు

అరచేతిలోనే ఓటరు నమోదు చేసుకోవచ్చు. వెబ్‌సైట్‌లోకి వెళ్లాలి. సర్వీస్ పోర్టల్ కనిపిస్తుంది. దానిపై క్లిక్ చేయాలి. అందులో మొబైల్ నెంబర్‌తో సెల్ఫ్ రిజిస్ట్రేషన్ చేసుకోవాలి. అనంతరం లాగిన్ అవ్వాలి. ఆన్‌లైన్‌లో కొత్తఓటుకు రిజిస్ట్రేషన్ చేసుకోవడం, తప్పులను సరిచేసుకోవడానికి, ఓటుహక్కును ఒక ప్రాంతం నుంచి మరో ప్రాంతానికి బదిలీ చేసుకోవడానికి, జాబితాలో రెండు ఓట్లు ఉంటే ఒకదానిని తొలగింపు, ఇతర అంశాలకు సంబంధించి వేరువేరుగా ఫారం-6, ఫారం-7, ఫారం-8 కనిపిస్తాయి. వాటిలో మీకు కావలసిన దానిపై క్లిక్ చేసి అందులో పొందుపరచాల్సిన వివరాలు నమోదు చేసి సబ్మిట్ చేయాలని. వివరాలు ఏఈఆర్‌ఓ వద్దకు వెళతాయి. ఆయన వాటిని పరిశీలించి ఆమోదిస్తారు.



యాప్‌తో కూడా..

వెబ్‌సైట్ ద్వారా నమోదు చేసుకోలేని పరిస్థితుల్లో మీ వద్ద మొబైల్‌లో ఓటర్స్.ఈసీఐ.జీఓవీ.ఇన్ యాప్ డౌన్‌లోడ్ చేసుకోవాలి. దానిపై క్లిక్ చేయగానే పోర్టల్ ఓపెన్ అవుతుంది. కొత్తగా ఓటు నమోదు చేసుకోవచ్చు. జాబితాలో పేరుందా లేదా చూసుకునే అవకాశం కల్పించారు.

గుర్తింపు కార్డు పొందడమిలా..

ఓటరు గుర్తింపుకార్డు కావాలనుకునేవారు వెబ్‌సైట్‌లోకి వెళ్లాలి. అందులో ఈ-ఎపిక్ కార్డు డౌన్‌లోడ్ అని కనిపిస్తుంది. దానిపై క్లిక్‌చేసి మొబైల్, ఎపిక్‌కార్డు నెంబర్ ఆధారంగా రిజిస్ట్రేషన్ చేసుకోవాలి. గుర్తింపు కార్డుకు ఫోన్ నెంబర్ అనుసంధానం అయితే ఓటీపీ వస్తుంది. లేకుంటే రాదు. ఫారం -8 ద్వారా ఫోన్ నెంబర్ అనుసంధానం చేసుకోవచ్చు. తరువాత గుర్తింపు కార్డును డౌన్‌లోడ్ చేసుకోవచ్చు.

నమోదుపై సందేహం

ఓటరు నమోదు, ఎన్నికల సంబంధించి 1950 టోల్ ఫ్రీ నెంబర్‌కు ఫోన్ చేసి సందేహాలను నివృత్తి చేసుకోవచ్చు. ఫిర్యాదు కూడా చేయవచ్చు.

ఆఫ్‌లైన్ లోనూ యువ వికాసం



- దరఖాస్తుల స్వీకరణకు ప్రభుత్వం అవకాశం
- అందుబాటులో ఫారాలు
- ఎంపీడీవో, మున్సిపల్ ఆఫీసుల్లో హెల్ప్‌డెస్క్‌లు
- ప్రత్యేకంగా సిబ్బంది నియామకం

దరఖాస్తు ఫారం డౌన్‌లోడ్

దరఖాస్తు ఫారాల కోసం ఎంపీడీవో, మున్సిపల్ కార్యాలయాలకు వెళ్లాల్సిన అవసరం లేకుండా వెబ్‌సైట్ నుంచి డౌన్‌లోడ్ చేసుకోవచ్చు. అన్ని వివరాలతో పూర్తి చేసిన తర్వాత వాటిని స్వయంగా అందచేస్తే సరిపోతుంది. దరఖాస్తు ఫారమ్ కోసం https://tgobmmsnew.cgg.gov.in వెబ్‌సైట్‌లోకి వెళ్లాలి. హోం పేజీలో క్లిక్ హియర్ టు డౌన్‌లోడ్ అప్లికేషన్ ఫామ్ అనే ఆప్షన్ కనిపిస్తుంది. దీనిపై క్లిక్ చేస్తే దరఖాస్తు ఫామ్ ఓపెన్ అవుతుంది. ప్రింట్ లేదా డౌన్‌లోడ్ ఆప్షన్‌పై నొక్కి ఆప్లికేషన్ ఫామ్‌ను పొందవచ్చు.

హనుమకొండ, ఏప్రిల్ 5 (ఆంధ్రజ్యోతి): రాజీవ్ యువ వికాసం పథకం కింద దరఖాస్తులను ఆన్‌లైన్‌లోనే కాకుండా ఆఫ్‌లైన్‌లో కూడా దాఖలు చేయవచ్చు. ఆన్‌లైన్‌లో దరఖాస్తుల దాఖలుకు తీవ్ర ఇబ్బందులు ఎదురవుతుండడంతో రాష్ట్ర ప్రభుత్వం ఈ అవకాశం కల్పించింది. ఇప్పటి వరకు మీ సేవా కేంద్రాల్లో దరఖాస్తులను స్వీకరించారు. అయితే తరుచూ సర్వర్ డౌన్ అవుతుండడం, సైట్‌లో సాంకేతిక సమస్యలు తలెత్తుతుండడంతో మీ సేవా కేంద్రాల్లో ఎక్కువ మంది దరఖాస్తులు చేసుకోలేక పోయారు. మొదట నిర్ణయించిన గడువు ఈనెల 5వ తేదీ దరకు జిల్లాలో 14,496 మంది మాత్రమే దరఖాస్తులు చేసుకున్నారు. ఇంకా అనేక మంది దరఖాస్తులు చేసుకోవలసి ఉంది. వీరంతా మీ సేవా కేంద్రాల వద్ద పడిగాపులు కాశారు. పరిస్థితిని గమనించిన ప్రభుత్వం దరఖాస్తుల దాఖలు గడువును ఈనెల 14 వరకు పొడిగించింది. దీంతో పాటు ఆన్‌లైన్‌తో పాటు ఆఫ్‌లైన్‌లో కూడా దరఖాస్తుల దాఖలుకు వీలు కల్పించింది. ఈ మేరకు ఏర్పాట్లు చేశారు. రాజీవ్ యువ వికాసం దరఖాస్తులను ఎంపీడీవో, నగర పాలక సంస్థ, మున్సిపల్ కార్యాలయాల్లో అందుబాటులో ఉంచారు. అయితే ఆన్‌లైన్ దరఖాస్తు ప్రక్రియలో సమస్యలు ఎదురైనవారే ఆఫ్‌లైన్‌ను ఉపయోగించుకోవాలని అధికారులు సూచిస్తున్నారు.

ఆఫ్‌లైన్‌లో దరఖాస్తులు ఇలా..

ఆఫ్‌లైన్‌లో దరఖాస్తు చేసే అభ్యర్థుల కోసం ప్రభుత్వం నమూనా ప్రతులను రూపొందించింది. అభ్యర్థికి సంబంధించిన వివరాలను 27 కాలమ్స్‌లో పూరించాలి. ఆధార్‌కార్డు జతపరచాలి. ఆహార భద్రతా కార్డు లేదా ఆదాయ ధృవీకరణ పత్రం, రెండింటిలో ఏది జతపరిచినా సరిపోతుంది. కుల ధృవీకరణ పత్రం, దివ్యాంగులైతే సదరం ధృవపత్రం జతపరచాలని అధికారులు స్పష్టం చేశారు. ఆఫ్‌లైన్ వచ్చిన దరఖాస్తు లను పరిశీలించి వాటిని ఆన్‌లైన్‌లో నమోదు చేస్తారు.

సిబ్బంది నియామకం

రాజీవ్ యువ వికాసం పథకంపై నిరుద్యోగ యువతీ యువకులకు అవగాహన కల్పించి ఈ పథకాన్ని వారు సద్వినియోగం చేసుకునేలా అధికారులు అవగాహన కార్యక్రమాలు చేపడుతున్నారు. దరఖాస్తు చేసుకోవడంలో సహాయం అందించేందుకు, మార్గదర్శనం నెరపడానికి ప్రత్యేకంగా సిబ్బందిని నియమించారు. అన్ని మండల పరిషత్‌లు, మున్సిపల్ కార్యాలయాల్లో రాజీవ్ యువ వికాసం హెల్ప్ డెస్క్‌లు ఏర్పాటు చేశారు. వీటిలో దరఖాస్తులను స్వీకరించి ఆన్‌లైన్‌లో నమోదు చేయడానికి సిబ్బందిని అందుబాటులో ఉంచారు. మున్సిపాలిటీల్లో ఆఫ్‌లైన్‌లో దరఖాస్తులను స్వీకరించే బాధ్యతను వార్డు ఆఫీసర్లకు అప్పగించారు.

యూనిట్లకు సబ్సిడీ

ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ వర్గాల నిరుద్యోగ యువత కోసం రాష్ట్ర ప్రభుత్వం రాజీవ్ యువ వికాసం పథకాన్ని తీసుకువచ్చింది తెలిసిందే. రాజీవ్ యువ వికాస పథకం కింద రూ.50,000 విలువ చేసే యూనిట్‌కు వంద శాతం ఇస్తారు. రూ. 50,001 నుంచి రూ.1,00,000 విలువ చేసే యూనిట్‌కు 90 శాతం సబ్సిడీ లభిస్తుంది. మిగతా పది శాతం లబ్ధిదారుడు భరించాల్సి ఉంటుంది. రూ.1,00,001 నుంచి రూ.2,00,000 విలువ కలిగిన యూనిట్లకు 80 శాతం సబ్సిడీ లభించగా మిగతా 20 శాతం లబ్ధిదారులు భరించాలి. అలాగే రూ.2,00,001 నుంచి రూ.4,00,000 విలువైన యూనిట్లకు సబ్సిడీ 70శాతం ఇస్తారు. మిగతా 30 శాతం లబ్ధిదారుడు సమకూర్చుకోవాలి.

కోచ్ కావాలనుకుంటున్నారా ?

- 'సాయ్' సర్టిఫికెట్ కోర్సుకు దరఖాస్తుల ఆహ్వానం
- ఎన్ఐఎస్ ఆధ్వర్యంలో ఆరు వారాల పాటు శిక్షణ

హనుమకొండ, ఏప్రిల్ 5 (ఆంధ్రజ్యోతి) : క్రీడల్లో అభిరుచి ఉండి కోచ్ కావాలనుకునేవారికి భారత క్రీడా ప్రాధికారిక సంస్థ (సాయ్) అవకాశం కల్పిస్తోంది. ఆసక్తి కలిగిన వారి నుంచి ఈ మేరకు దరఖాస్తులను ఆహ్వానిస్తోంది. నేతాజీ సుభాష్ జాతీయ క్రీడా సంస్థ (ఎన్ఐఎస్) ఆధ్వర్యంలో ఆయా క్రీడల్లో ఆరు వారాల పాటు సర్టిఫికెట్ కోర్సులను నిర్వహిస్తుంది.



క్రీడలు.. శిక్షణ

కన్నోయింగ్ అండ్ కయాకింగ్, హాకీ, సాఫ్ట్‌బాల్, వాలీబాల్, అథ్లెటిక్స్, క్రికెట్, జూడో, షూటింగ్, వెయిట్ లిఫ్టింగ్, బ్యాడ్మిం టన్, ఫెన్సింగ్, కబడ్డీ, స్విమ్మింగ్, రెజ్లింగ్, బాస్కెట్‌బాల్, ఖోఖో, తైక్వాండో, ఉషూ, బాక్సింగ్, జిమ్నాస్టిక్స్, రోల్‌బాల్, టేబుల్ టెన్నిస్, యోగాసన, సైక్లింగ్, హ్యాండ్‌బాల్, రోయింగ్, లాన్ టెన్నిస్ క్రీడల్లో ఈ కోర్సులను నిర్వహిస్తారు. ఇందులో ఎంచుకున్న క్రీడాంశాల్లో ఆరు వారాల పాటు శిక్షణ ఇస్తారు. పటియాల, బెంగుళూరు, కోల్‌కతా ప్రాంతాల్లో ఎన్ఎస్, ఐఎన్ఎస్ శిక్షణా కేంద్రాల్లో ఈ శిక్షణ ఉంటుంది.

కోర్సు వ్యవధి


కోర్సు వ్యవధి ఆరు వారాలు. ఇది సర్టిఫికెట్ కోర్సు. ఈ ఆరు వారాల్లో నెలరోజులు ఆన్‌లైన్‌లో థియరీ, పదిహేను రోజులు హాఫ్‌లైన్‌లో ప్రాక్టికల్స్ ఉంటాయి. ఏప్రిల్ 14లోగా http:///www.6wcc.nsnis.in వెబ్‌సైట్‌లో దరఖాస్తులు చేసుకోవాలి. ఈ కోర్సులో శిక్షణ తీసుకున్నవారు తాము ఎంచుకున్న క్రీడలో కోచ్‌గా రాణించవచ్చు. ఉమ్మడి వరంగల్ జిల్లాలో ఇప్పటికే చాలా మంది క్రీడాకారులు శిక్షణ పొంది ఆయా సంస్థల్లో కోచ్‌లుగా కొనసాగుతున్నారు. పిల్లలకు క్రీడల్లో కోచింగ్ ఇవ్వాలనుకునేవారు ఈ కోర్సులో చేరవచ్చు.

అర్హులు

క్రీడా కోర్సుల్లో చేరాలనుకునేవారు ఇంటర్ ఉత్తీర్ణత పొంది ఉండాలి. వయసు 2025 ఏప్రిల్ 14వ తేదీ నాటికి 24 నుంచి 42 ఏళ్లలోపు ఉండాలి. జిల్లా స్థాయి ఛాంపియన్ షిప్ పోటీల్లో మొదటి మూడు స్థానాలు పొంది ఉండాలి. రాష్ట్ర స్థాయి, ఆలిండియా యూనివర్సిటీ ఛాంపియన్‌షిప్, జోనల్ ఇంటర్ యూనివర్సిటీ స్థాయి పోటీలలో ప్రాతినిధ్యం నెరిపి ఉండాలి. ఎస్‌జీఎఫ్ జాతీయ స్థాయి పోటీల్లో జూనియర్, సీనియర్ అంతర్జాతీయ పోటీల్లో పాల్గొని ఉండాలి.

పచ్చదనం

- ప్రభుత్వ కార్యాలయాల్లో ఆహ్లాదాన్ని పంచుతున్న వృక్షాలు


ఎంపీడీవో కార్యాలయం ఎదుట ఉన్న వేపచెట్టు నీడలో పార్క్ చేసిన ద్విచక్ర వాహనాలు

పర్వతగిరి, ఏప్రిల్ 5 (ఆంధ్రజ్యోతి): మండల కేంద్రంలోని తహసీల్దార్, మండల పరిషత్ కార్యాలయాల ఆవరణలో పచ్చదనం వెల్లువిరుస్తోంది. ఆఫీసులోకి వెళ్లేందుకు గేటు లోపలికి రాగానే సుమారు వంద చెట్లు దర్శనమిస్తాయి. పలు పనుల నిమిత్తం కార్యాలయాలకు వచ్చిన ప్రజలు, వచ్చిన పని ఆలస్యమైతే అదే చెట్ల నీడన కూర్చుంటున్నారు. 1991లో తహసీల్దార్ కార్యాలయం, 1994లో ఎంపీడీవో కార్యాలయాలు ఒకే ఆవరణలో నిర్మించి ప్రారంభించారు. అయితే అప్పటి అధికారులు కార్యాలయాల ఆవరణలోని ఖాళీ స్థలాల్లో వేప, మర్రి, రావి, టేకు తదితర మొక్కలను నాటారు. అయితే అవి ఇప్పుడు వృక్షలుగా మారి పని కోసం వచ్చే ప్రజలతోపాటు అందులో పనిచేస్తున్న ఉద్యోగులకు నీడనిస్తున్నాయి. ఉద్యోగులు వారి వాహనాలను సైతం చెట్ల నీడలోనే పెట్టుకుంటున్నారు. ఎంపీడీవో, తహసీల్దార్ కార్యాలయంలోని సిబ్బంది ప్రతీ రోజు ఆ చెట్ల వద్ద శుభ్రంచేస్తూ, వాటికి నీళ్లు పోస్తూ కాపాడుకుంటూ వస్తున్నారు.



తహసీల్దార్ కార్యాలయం వద్ద ఉన్న మర్రిచెట్టు


తహసీల్దార్, ఎంపీడీవో కార్యాలయ ఆవరణలో ఉన్న చెట్లు



వారికి.. ఆరు బయటే.. బారు

మందు బాబులకు ఏ చోటైనా ఒకటేలా ఉంది. వైన్స్‌షాపుల ముందే ఎంచక్కా లాగించేస్తున్నారు. ముఖ్యంగా హనుమకొండలోని పెగడపల్లి డబ్బాల ప్రాంతంలో ఇది మరీ ఎక్కువైంది. ఇక్కడ వైన్‌షాపునకు ఇరువైపులా మద్యం యథేచ్ఛగా తాగుతున్నారు. ఈ మందుబాబుల తాకిడితో ట్రాఫిక్‌కు అంతరాయం కలుగుతోంది. అలాగే అటుగా వెళ్లే వారికి అసౌకర్యంగా మారింది. పోలీసులు దృష్టి సారించాలని స్థానికులు కోరుతున్నారు.

కూటి కోసం.. ఎండ తిప్పలు!

ప్రభుత్వం సన్నబియ్యం పంపిణీ సందర్భంగా రేషన్‌షాపుల వద్ద ఏర్పాట్లు చేయకపోవడంతో లబ్ధిదారులు ఇబ్బందులు పడుతున్నారు. ఎండలోనే బారులుతీరి అవస్థలు పడుతున్నారు. సన్నబియ్యం పంపిణీ సందర్భంగా తాకిడి ఎక్కువకావడంతో ఇబ్బందులు పడుతున్నారు. రేషన్ షాపుల వద్ద సౌకర్యాలు కల్పించాలని డిమాండ్ చేస్తున్నారు.



- ఫొటోలు : ఆంధ్రజ్యోతి స్టాఫ్ ఫొటోగ్రాఫర్/హనుమకొండ

ఆదర్శప్రాయుడు బాబూ జగ్జీవన్‌రామ్

ములుగు కలెక్టరేట్, ఏప్రిల్ 5 (ఆంధ్రజ్యోతి): ఆదర్శప్రాయుడు బాబూ జగ్జీవన్‌రామ్ అని వక్తులు కొనియాడారు. మాజీ ఉప ప్రధాని డాక్టర్ బాబూ జగ్జీవన్‌రామ్ జయంతి వేడుకలు శనివారం ఘనంగా జరిగాయి. ములుగు కలెక్టరేట్‌లో అదనపు కలెక్టర్ సంపత్‌రావు అధ్యక్షతన నిర్వహించిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ బానోత్ రవిచందర్ హాజరయ్యారు. జగ్జీవన్‌రామ్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. జిల్లా అధికారులు తుల రవి, లక్ష్మణ్‌నాయక్, వివిధ సంఘాల నాయకులు పాల్గొన్నారు. ఎస్పీ కార్యాలయంలో జరిగిన జగ్జీవన్‌రామ్ జయంతి వేడుకల్లో డీఎస్పీ రవీందర్ జగ్జీవన్‌రామ్, డీపీవో సూపరింటెండెంట్ శ్రీనివాస్, డీసీఆర్‌బీ ఎస్సై జగదీశ్, ఉమెన్ ఆర్ఎస్సై నిర్మల, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

• భూపాలపల్లిటౌన్ (ఆంధ్రజ్యోతి): భూపాలపల్లి మునిసిపల్ కార్యాలయంలో బాబూ జగ్జీవన్‌రామ్ జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. ఆయన చిత్రపటానికి కమిషనర్ బిర్రు శ్రీనివాస్ పూలమాల వేసి నివాళులు అర్పించారు. వర్క్ ఇన్‌స్పెక్టర్ నవీన్, ఉద్యోగులు రాధాకృష్ణ, శ్రీనివాస్, రాజు తదితరులు పాల్గొన్నారు.

• మల్హర్ (ఆంధ్రజ్యోతి) : మండల కేంద్రమైన తాడిచర్లలో బాబూ జగ్జీవన్‌రామ్ జయంతి వేడుకలను ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు కేసారపు నరేష్, నాయకులు తాండ్ర దినేష్, నారమళ్ల రాజయ్య, కేసారపు అరుణ్, హేమంత్, చరణ్, రాహుల్, అనిల్, హరిచంద్ర తదితరులు పాల్గొన్నారు.


ములుగు కలెక్టరేట్‌లో జగ్జీవన్‌రామ్‌కు నివాళి అర్పిస్తున్న బానోత్ రవిచందర్ తదితరులు

• చిట్యాల (ఆంధ్రజ్యోతి) : అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో మండల కేంద్రంలో జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలను నిర్వహించారు. సంఘం మండల అధ్యక్షుడు జన్నె యుగేందర్, ప్రధాన కార్యదర్శి పుల్లా ప్రతాప్, నాయకులు కట్కూరి రాజు, నరేష్, కనకం తిరుపతి, బోనగిరి తిరుపతి, గురుకుంట్ల కిరణ్, గుర్రపు అశోక్, చందర్, గుర్రపు తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

• రేగొండ (ఆంధ్రజ్యోతి) : మండలంలోని రంగయ్యపల్లిలో బాబూ జగ్జీవన్‌రామ్ జయంతి వేడుకలు నిర్వహించారు. ఎంఆర్‌పీఎస్ మండల అధ్యక్షుడు చిలువేరు సంపత్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు అంకం రాజేందర్, నాయకులు బొచ్చు పాణి, కాంతాల నారాయణరెడ్డి, చిలువేరు ప్రతాప్, దుప్పటి నాగరాజు, బిన్ను, నవీన్, శంకర్, విష్ణు, చందు పాల్గొన్నారు.

• మహదేవపూర్ (ఆంధ్రజ్యోతి) : మండల కేంద్రం లోని సామాజిక ఆస్పత్రి ఆవరణలో


జగ్జీవన్‌రామ్ చిత్రపటానికి పూలమాల వేస్తున్న భూపాపలల్లి మునిసిపల్ కమిషనర్ శ్రీనివాస్

ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు బెల్లంపల్లి సురేష్ మాదిగ ఆధ్వర్యంలో జగ్జీవన్‌రామ్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. వివిధ కుల సంఘాల, రాజకీయ పార్టీల నాయకులు హాజరయ్యారు. సామాజిక వైద్యశాల గంట చంద్రశేఖర్ చేతుల మీదుగా కేక్ కట్ చేశారు. పీఆర్‌టీయూ తెలంగాణ జిల్లా ప్రధాన కార్యదర్శి పసుల శంకర్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు కోట రాజబాబు, సింగిల్ విండో చైర్మన్ తిరుపతిరెడ్డి, మాజీ ఎంపీపీ రాణి బాయి, నల్లబుగ ధర్మయ్య, వేమునూరి జక్కయ్య, లింగాల సమ్మయ్య, కారంగుల బాపు, ఎల్కటి శరత్, కొయ్యల భాస్కర్, మున్నూరు కాపు సంఘం మండల అధ్యక్షుడు సాగర్ల రాజు, ముస్లిం హక్కుల పోరాట సమితి జిల్లా ఉపాధ్యక్షులు అమీన్, ముజాహిద్ ఖాన్, అహ్మద్, షౌకత్, సుల్తాన్ తదితరులు పాల్గొన్నారు.

• గోవిందరావుపేట (ఆంధ్రజ్యోతి): బాబూ జగ్జీవన్‌రామ్ జయంతి వేడుకలు మండలంలోని పస్రాలో ఎమ్మార్పీఎస్, ఎంఎస్‌పీ, ఎంఎస్ఎఫ్ అనుబంధ సంఘాల ఆధ్వర్యంలో ఘనంగా జరిగాయి. ఎంఎస్‌పీ జాతీయ నాయకుడు, ఛత్తీస్‌గఢ్ ఇన్‌చార్జి ఇరుగు పైడి, జిల్లా అధ్యక్షుడు మడిపల్లి శ్యాంబాబు, మండల అధ్యక్షుడు పసుల భద్రయ్య, ఎంఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షుడు పేరాల బలరాం, పంగ శ్రీను, గడ్డం ప్రవీణ్, తిక్క దుర్గారావు, చుంచు యాకూబ్, మునిగాల సాంబయ్య, పసుల సమ్మయ్య, వేములూరి అనిల్, ఇనుముల శేఖర్, కోయిల బన్నీ, కొయ్యడ కన్నా తదితరులు పాల్గొన్నారు.

• మంగపేట (ఆంధ్రజ్యోతి): జగ్జీవన్‌రామ్ జయంతి వేడుకలు మంగపేట తెలంగాణ సెంటర్‌లో అంబేద్కర్ కమ్యూనిటీ హాల్, కుమరంభీం విగ్రహం ఎమ్మార్పీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి గుగ్గిళ్ల సురేష్‌మాదిగ, ఏడీఎస్ఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు పరికి శ్రీనివాస్ మాదిగ, ఈసంపెల్లి సురేష్‌మాదిగ ఆధ్వర్యంలో నిర్వహించారు. మన్యసీమ పరిరక్షణ సమితి డోలుదెబ్బ వ్యవస్థాపకుడు గొప్ప వీరయ్య ముఖ్య అతిథిగా హాజరయ్యారు. వేర్వేరు కార్యక్రమాల్లో మంగపేట మాజీ జడ్పీటీసీ సిద్దంశెట్టి వైకుంఠం, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు కుదుముల లక్ష్మీనారాయణ, సీపీఎం జిల్లా నాయకుడు నర్రా శివప్రసాద్, బీజేపీ మండల అధ్యక్షుడు రావుల జానకీ రావు, కాంగ్రెస్ అనుబంధ సంఘాల మండల అధ్యక్షులు చాద మల్లయ్య, హిదయతుల్లా, సయ్యద్ హుస్సేన్, ఆదివాసి సంఘాల నాయకుడు తాటి నాగరాజు, వివిధ కుల సంఘాల నాయకులు గాజర్ల రాజు, నర్సింహరావు, నాగేంద్ర బాబు పాల్గొన్నారు.

• తాడ్వాయి (ఆంధ్రజ్యోతి): మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో బాబూ జగ్జీవన్‌రామ్ జయంతి వేడుకలు జరిగాయి. తహసీల్దార్ సురేష్ బాబు ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరగ్గా రెవెన్యూ ఇన్‌స్పెక్టర్లు పోరిక సునీల్ కుమార్, సాంబయ్య, సిబ్బంది శ్రీనివాస్, వినోద్, నాగరాజు, రాము, ప్రవీణ్, భవాని, రాజు తదితరులు పాల్గొన్నారు.

నష్టపోయిన రైతులను ఆదుకోవాలి : సీపీఎం

గోవిందరావుపేట, ఏప్రిల్ 5 (ఆంధ్రజ్యోతి): ఇటీవల కురిసిన వడగండ్ల వానల వల్ల పంటలు దెబ్బతిన్న రైతాంగాన్ని ఆదుకోవాలని సీపీఎం మండల కార్యదర్శి సోమ మల్లారెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం మండలంలోని పస్రాలో గుండు రామస్వామి అధ్యక్షతన పార్టీ మండల కమిటీ సమావేశం జరగగా ఆయన పాల్గొని మాట్లాడారు. మండలంలోని గాంధీనగర్, మొద్దులగూడెం, అమృతండా, చంద్రుతండా, బాలాజీనగర్, లక్ష్మీపురం, కర్లపల్లి, గోవిందరావుపేట, చల్వాయి, దుంపెల్లిగూడెం, బుస్సాపూర్, తదితర గ్రామాల్లో గుండ్లవాగు, లక్నవరం సరస్సు కింద సాగుచేసే సిన వరిపంట పూర్తిగా నేలకొరిగిందని, చేతికొచ్చే పంట దెబ్బతినడంతో రైతులు తీవ్రంగా నష్టపోయారని అన్నారు. ప్రభుత్వం పంటనష్టాన్ని అంచనా వేసి ఒక్కో ఎకరాకు రూ.50వేల పరిహారం అందించాలని డిమాండ్ చేశారు. లేనట్లయితే రైతులను పెద్దసంఖ్యలో సమీకరించి ఆందోళనలు చేపడతామని ఆయన హెచ్చరించారు. ఈసమావేశంలో నాయకులు ఖ్యాతం సూర్యనారాయణ, సామ మహేష్, కడారి నాగరాజు, ముమ్మడి ఉపేంద్రాచారి, మారబోయిన సారయ్య, గోపిశెట్టి ఐలయ్య, సామ శ్రీనివాసరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ

గోవిందరావుపేట, ఏప్రిల్ 5 (ఆంధ్రజ్యోతి): మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన 20మంది లబ్ధిదారులకు శనివారం కాంగ్రెస్ నాయకులు పైడాకుల కృష్ణమూర్తి, పాలడుగు వెంకటకృష్ణ ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను అందజేశారు. గోవిందరావుపేట, బుస్సాపూర్, చల్వాయి, లక్ష్మీపూర్, గాంధీనగర్, కర్లపల్లి, పస్రా, రాఘవపట్నం, సోమలగడ్డ గ్రామాలకు చెందిన 20 మంది లబ్ధిదారులు అనారోగ్యంతో బాధపడుతూ ప్రైవేట్ ఆస్పత్రుల్లో శస్త్ర చికిత్స చేయించుకున్నారని అన్నారు. వారు ముఖ్యమంత్రి సహాయనిధికి దరఖాస్తు చేసుకోగా రూ.5లక్షల56వేల విలువ చేసే చెక్కులు మంజూరు కాగా అందజేశామన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల, గ్రామ నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

• ఏటూరునాగారం (ఆంధ్రజ్యోతి): ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను లబ్ధిదారులకు కాంగ్రెస్ మండల అధ్యక్షుడు చిటమట రఘు చేతుల మీదుగా పంపిణీ చేశారు. మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో ఈ కార్యక్రమం జరిగింది. మంత్రి సీతక్క ఆదేశాల మేరకు ఈ చెక్కులను పంపిణీ చేసినట్టు ఆయన తెలిపారు. కార్యక్రమంలో రాష్ట్ర రోడ్డు రవాణా శాఖ డైరెక్టర్ వసంత శ్రీనివాస్, కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షుడు ఎమ్డీ. ఖలీల్ ఖాన్, జిల్లా కార్యదర్శి గుడ్ల దేవేందర్, జిల్లా అధికార ప్రతినిధి ముక్కెర లాలయ్య, మండల ప్రధాన కార్యదర్శి వావిలాల చిన్న ఎల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

ఏజెన్సీలో ప్రత్యేక విద్య మండలిని ఏర్పాటు చేయాలి : హెచ్ఆర్ఎఫ్

ఏటూరునాగారం, ఏప్రిల్ 5 (ఆంధ్రజ్యోతి): ఏజెన్సీ ప్రాంతంలో ప్రత్యేక విద్య మండలిని ఏర్పాటు చేయాలని మానవ హక్కుల సమాఖ్య (హెచ్ఆర్ఎఫ్) రాష్ట్ర ఉపాధ్యక్షుడు బాదావత్ రాజు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మండల కేంద్రంలోని జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో తెలంగాణ ప్రోగ్రెసివ్ టీచర్స్ ఫెడరేషన్ (టీపీటీఎఫ్) ములుగు జిల్లా శాఖ ఆధ్వర్యంలో ఏజెన్సీ ప్రాంతాల్లో విద్యా రక్షణ- ప్రభుత్వ విధానాలు అనే అంశంపై రౌండ్ టేబుల్ సమావేశం జరిగింది. ఈ సమావేశానికి టీపీటీఎఫ్ ములుగు జిల్లా ప్రధాన కార్యదర్శి పల్లె నాగరాజు అధ్యక్షత వహించారు. హెచ్ఆర్ఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు రాజు, తుడుందెబ్బ రాష్ట్ర అధ్యక్షుడు మైపతి అరుణ్ కుమార్, టీపీటీఎఫ్ జిల్లా స్వామి, ఎస్సీ, ఎస్టీ సంఘం జిల్లా అధ్యక్షుడు బాబురావు, టీపీటీఎఫ్ గౌరవ అధ్యక్షుడు సమ్మయ్య, ఏటూరునాగారం ఎంఈవో కొయ్యడ మల్లయ్య, ఎస్ఎఫ్ఐ ములుగు జిల్లా నాయకులు రవి తదితరులు హాజరయ్యారు. హెచ్ఆర్ఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు రాజు మాట్లాడుతూ ఏజెన్సీ ప్రాంతాల్లో విద్యను పరివేక్షించాల్సిన రాష్ట్ర గవర్నర్ కొన్ని సంవత్సరాలుగా తాత్సారం ఎందుకు చేస్తున్నారని ప్రశ్నించారు. తుడుందెబ్బ రాష్ట్ర అధ్యక్షుడు మైపతి అరుణ్ కుమార్ మాట్లాడుతూ ఆదివాసీ ప్రాంతాల విద్యా పరిరక్షణకు ప్రత్యేక ప్రణాళికలు రూపొందించి వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు.

మృతురాలి కుటుంబానికి పరామర్శ

ఏటూరునాగారం, ఏప్రిల్ 5 (ఆంధ్రజ్యోతి): మండలంలోని రొయ్యూరు గ్రామానికి చెందిన బీఆర్ఎస్ కార్యకర్త కొండగుర్ల రాజేష్ భార్య చంటి శనివారం మృతి చెందగా బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు కాకులమర్రి లక్ష్మీనర్సింహరావు (లక్ష్మణ్‌బాబు) ఆ కుటుంబాన్ని పరామర్శించారు. ఆమె మృతి పట్ల దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఆయన వెంట బీఆర్ఎస్ సీనియర్ నాయకులు తుమ్మ మల్లారెడ్డి, ఎమ్డీ. ఖాజా పాషా, కాకులమర్రి ప్రతీప్‌రావు, తాడూరి రఘు, జిట్ట ఈశ్వర్, అంతటి సంతోష్, అల్లంల చంటి, కాళ్ల రామకృష్ణ, జాడి బోజారావు, కురుమ శ్రీను తదితరులు ఉన్నారు.

కొడిశాలలో పోలీస్ కమ్యూనిటీ ప్రోగ్రాం

తాడ్వాయి, ఏప్రిల్ 5 (ఆంధ్రజ్యోతి): మండలంలోని కొడిశాల గ్రామంలో పస్రా సీఐ రవీందర్ ఆధ్వర్యంలో పోలీస్ కమ్యూనిటీ ప్రోగ్రాంను శనివారం నిర్వహించారు. తాడ్వాయి ఎస్సై శ్రీకాంత్‌రెడ్డి, సిబ్బంది పాల్గొన్నారు. ఈ సందర్భంగా గ్రామస్థులతో సీఐ మాట్లాడుతూ శాంతిభద్రతల పరిరక్షణకు పోలీసు శాఖ అహర్నిషలు కృషి చేస్తోందని, ఇందుకు ప్రజలు సహకరించాలని కోరారు. నేరాల నియంత్రణపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలన్నారు.

పర్యావరణ పరిరక్షణకు సహకరించాలి

• ఏఐటీయూసీ ప్రధాన కార్యదర్శి రాజ్‌కుమార్

కృష్ణకాలనీ, ఏప్రిల్ 5 (ఆంధ్రజ్యోతి): పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ ఏఐటీయూసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కొరిమి రాజ్‌కుమార్ అన్నారు. భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని ఏఐటీయూసీ కొమురయ్య భవన్‌లో ప్రముఖ పర్యావరణవేత జె.వి.ఎస్ చంద్రశేఖర్‌ను ఆఫీసుకు ఆహ్వానించి పర్యావరణంపై సమగ్ర చర్చ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులకు సింగరేణీయులకు పర్యావరణంపై అవగాహన కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు మాతంగి రామచందర్, గురుజపెల్లి సుధాకర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

బొగ్గు గని వద్ద చలివేంద్రం ప్రారంభం

కృష్ణకాలనీ, ఏప్రిల్ 5 (ఆంధ్రజ్యోతి): భూపాలపల్లి సింగరేణి ఏరియా పరిధిలోని 5 ఇన్‌క్లైన్ బొగ్గు గని ఆవరణలో చలివేంద్రాన్ని గని మేనేజర్ జాకీర్ హుస్సేన్ శనివారం ప్రారంభించారు. వేసవిలో అధిక ఉష్ణోగ్రతల కారణంగా డీహైడ్రేషన్, ఉప్పు సమ తుల్యత సమస్యలు పెరుగుతాయన్నారు. చలివేంద్రాన్ని సద్వినియోగం చేసుకొని అధిక మోతాదులో నీటిని సేవించాలన్నారు. ఈ కార్యక్రమంలో సేఫ్టీ ఆఫీసర్ చంద్రశేఖర్, అధికారులు పి.అభిషేక్, సందీప్ కుమార్, తిరుపతి, గట్టురాజు తదితరులు పాల్గొన్నారు.

ఉచిత విద్యకు దరఖాస్తుల ఆహ్వానం

భూపాలపల్లిటౌన్, ఏప్రిల్ 5 (ఆంధ్రజ్యోతి): టీఎస్‌యూటీఎఫ్ ఆధ్వర్యంలో ఉచితంగా అందించనున్న విద్యాభ్యాసానికి ప్రవేశ పరీక్షకు దరఖాస్తు చేసుకోవాలని ఆ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కొత్త కుమారస్వామి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. పీపుల్స్ ప్రోగ్రెస్ ట్రస్ట్ వారి సారథ్యంలో రాష్ట్ర వ్యాప్త కార్యక్రమంలో భాగంగా భూపాల పల్లిలో ఈనెల 24న ఈ పరీక్ష నిర్వహించనున్నట్టు తెలిపారు. ప్రతిభావంతులైన పేద విద్యార్థులకు ఉచిత విద్య అందించే లక్ష్యంతో ఈ పరీక్ష నిర్వహిసున్నట్టు పేర్కొన్నారు. ఈ పరీక్షకు ప్రభుత్వ పాఠశాలలో 4,5,6 తరగతులు చదువు విద్యార్థులు అర్హులని పేర్కొన్నారు. అర్హత పొందిన వారికి డిగ్రీ వరకు ఉచిత విద్య అందించనున్నట్టు తెలిపారు. గూగుల్ ఫామ్ నింపి పేరు నమోదు చేసుకోవాలని కోరారు. పూర్తి వివరాలకు 9949174837ను సంప్రదించాలని కోరారు.

రాజ్యాంగంపై అవగాహన

భూపాలపల్లిటౌన్, ఏప్రిల్ 5 (ఆంధ్రజ్యోతి): కాంగ్రెస్ ఆధ్వర్యంలో భారత రాజ్యాంగంపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. పట్టణంలోని 12, 13 వార్డుల్లోని కాశీంపల్లిలో ఈ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా పట్టణ అధ్యక్షుడు ఇస్లావత్ దేవన్ మాట్లాడుతూ కేంద్రంలో బీజేపీ రాజ్యాం గ ఉల్లంఘన కు పాల్పడుతూ ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తుందని ఆరోపించారు. కార్పొరేట్ కంపెనీ లకు కొమ్ముకాస్తూ నిరుపేద వర్గాల ప్రజలకు తీరని అన్యాయం చేయాలని చూస్తోందని అన్నారు. అణగారిన వర్గాల హక్కులను కాలరాస్తున్న బీజేపీ ప్రభుత్వ వైఖరిని తీవ్రంగా ఖండిస్తూ కాంగ్రెస్ ఆధ్వర్యంలో జై బాపు, జైభీమ్, జై సంవిధాన్ అబియాన్ కార్యక్రమాన్ని చేపట్టినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు సమ్మయ్య, పెరుమాండ్ల తిరుపతిగౌడ్, ముంజాల రవీందర్, రజిత శ్రీనివాస్, హారిక, శ్రీను, తాటి అశోక్, శ్యామ్, స్వామి, బండారి రవి, సమ్మయ్య పాలొన్నారు.


కాశీంపల్లిలో కాంగ్రెస్ శ్రేణుల ప్రతిజ్ఞ

కాంగ్రెస్ నాయకుల ర్యాలీ

మహదేవపూర్ (ఆంధ్రజ్యోతి): మహదేవపూర్ మండలం కాళేశ్వరం, కన్నెపల్లి గ్రామంలో టీపీసీసీ ఆదేశాల మేరకు ఐటీ శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు ఆదేశాల మేరకు కాంగ్రెస్ నాయకులు శనివారం ర్యాలీ నిర్వహించారు. జైభీమ్, జై సంవిధాన్ అభియాన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని మండల కాంగ్రె అధ్యక్షుడు ఎం.డి.అక్బర్ ఖాన్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు కోట రాజబాబు, పీఏసీఎస్ చైర్మన్ చల్ల తిరుపతిరెడ్డి, మాజీ ఎంపీపీ రాణిబాయి, మొగిని అశోక్, ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు రాజబాపు ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. కటకం అశోక్, వామన్‌రావు, శివరాజు ముండయ్య, మహదేవపూర్ మండల ప్రధాన కార్యదర్శి శంకర్, సమ్మయ్య, రాజమౌళి పాల్గొన్నారు.

రాజ్యాంగ పరిరక్షణ కాంగ్రెస్‌తోనే సాధ్యం

మహాముత్తారం(ఆంధ్రజ్యోతి): మండలంలోని బోర్లగూడెం, పెగడపల్లి, ప్రేమ్ నగర్ గ్రామపంచాయతీల పరిధిలో జైబాపు, జైభీమ్, జై సంవిధాన్ కార్యక్రమంలో భాగంగా కాంగ్రెస్ నాయకులు పాదయాత్ర నిర్వహించారు. రాజ్యంగ పరిరక్షణ ఒక్క కాంగ్రెస్‌తోనే సాధ్యమన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు పక్కల సడువలి, నాయకులు దుర్గయ్య, దేవేందర్‌రెడ్డి, వంశీరాజ్, శంకర్, సుగునాకర్‌రావు, బాస్కర్‌రెడ్డి, నవ్‌రామ్, రాజయ్య తదితరులు పాల్గొన్నారు.

గ్రామీణాభివృద్ధే ప్రభుత్వ ధ్యేయం : ఎమ్మెల్యే గండ్ర

టేకుమట్ల, ఏప్రిల్ 5 (ఆంధ్రజ్యోతి): మారుమూల గ్రామాల అభివృద్ధే కాంగ్రెస్ ప్రభుత్వం ధ్యేయమని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు అన్నారు. మండలంలోని రాఘవరెడ్డిపేట, ఆరెపల్లి, దుబ్యాల, ఆరెపల్లి, గుమ్మడవెల్లి, ఏంపేడు, కుందనపల్లి, వెల్లంపల్లి, వెంకట్రావుపల్లి(బి) గ్రామాల్లో పలు అభివృద్ధి పనులకు ఆయన శనివారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ. ప్రజల సౌకర్యార్థం ప్రతి గ్రామంలోనూ సీసీరోడ్లు నిర్మిస్తున్నామన్నారు. గ్రామాలను అన్ని విధాలుగా అభివృద్ధి చేసేందుకు సిద్ధంగా ఉన్నామని, ఏ సమస్య ఉన్నా అధికారులకు తెలియజేయాలన్నారు.

రాజ్యాంగ పరిరక్షణ అందరి బాధ్యత

రాజ్యాంగ పరిరక్షణ అందరి బాధ్యతని ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు అన్నారు. మండలంలోని రాఘవరెడ్డిపేట, వెంకట్రావుపల్లి (బీ) గ్రామాల్లో మండల ఇన్‌చార్జి కామిడి శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ రాజ్యాంగ పరిరక్షణ యాత్ర నిర్వహించగా ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే హాజరయ్యారు. పార్లమెంట్ సాక్షిగా రాజ్యాంగాన్ని బీజేపీ అణగదొక్కాలని చూస్తోందని విమర్శించారు. గాంధీ, అంబేద్కర్ ఆశయాలను, సిద్ధాంతాలను ముందుకు తీసుకెళ్లారు. అనంతరం వెల్లంపల్లి గ్రామంలో సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించారు. కుందనపల్లి గ్రామంలో బాబు జగ్జీవన్‌రామ్ జయంతి వేడుకల్లో పాల్గొని నివాళులర్పించారు. కాంగ్రెస్ మండల అధ్యక్షుడు కోటగిరి సతీష్, మాజీ జడ్పీటీసీ పులి తిరుపతిరెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ గుమ్మడి శ్రీదేవి, డైరెక్టర్లు కనుమరుగుల సంపత్, విజేందర్‌రెడ్డి, కిరణ్ రావు,మండల ప్రధాన కార్యదర్శులు తిప్పిరెడ్డి కృష్ణారెడ్డి, వైనాల రవీందర్, మండల ప్రధాన కార్యదర్శులు దాసారపు సదానందం, బండి రవీందర్, మండల ఉపాధ్యక్షులు మోతే రాజమౌళి, మాదం కొంరయ్య, కనుమరుగుల సదయ్య, జిల్లా నాయకులు దొంతుల శ్రీనివాస్, గట్టయ్య, సంపత్, బీసీ సెల్ మండల అధ్యక్షుడు తోడేటి కుమార్, యూత్ కాంగ్రెస్ జిల్లా మాజీ అధ్యక్షుడు బండ శ్రీకాంత్, పెరుమాండ్ల క్రాంతి తదితరులు పాల్గొన్నారు.


వెంకట్రావుపల్లి(బి)లో రాజ్యాంగ పరిరక్షణ యాత్రలో ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు

పేదల పక్షపాతి కాంగ్రెస్ సర్కార్

భూపాలపల్లిటౌన్ (ఆంధ్రజ్యోతి): కాంగ్రెస్ ప్రభుత్వం పేదల పక్షపాతి అని ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు అన్నారు. పట్టణ పరిధి పుల్లూరిరామయ్యపల్లిలోని 9, 10వార్డుల్లోని రేషన్ షాపుల్లో సన్నబియ్యం పంపిణీ కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. దొడ్డు బియ్యంలో జరుగుతున్న అక్రమాలను అరికట్టి పేదల కడుపునింపేందుకే సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని ప్రభుత్వం ప్రవేశపెట్టిందన్నారు. ఈ నెల 26న భూపాలపల్లిలో మెగా జాబ్‌మేళాను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. నియోజకవర్గంలోని నిరుద్యోగ యువత సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు అప్పం కిషన్, శ్రీనివాస్, కొంరయ్య, తదితరులు పాల్గొన్నారు.

శ్రీరామచంద్ర స్వామి ఉత్సవాలు

మహదేవపూర్, ఏప్రిల్ 5 (ఆంధ్రజ్యోతి) : శ్రీ కాళేశ్వర ముక్తీశ్వర స్వామి దేవ స్థానం కాళేశ్వరంలో అనుబంధ శ్రీరామాలయంలో శనివారం బ్రహ్మోత్సవాలు ప్రారంభమయ్యాయి. ఉదయం 10 గంటలకు అరుట్ల రామా చార్యులు, రామాలయం అర్చకులు ఆధ్వర్యంలో మంగళవాయిద్యాలతో పాలపొరక వేశారు.

మోదీ పాలనలోనే దేశాభివృద్ధి : బీజేపీ

కాటారం(మహదేవపూర్ రూరల్), ఏప్రిల్ 5(ఆంధ్రజ్యోతి) : ప్రధాని నరేంద్ర మోదీ పాలనలో భారత దేశం అన్నిరంగాల్లో అభివృద్ధి చెందిందని బీజేపీ మాజీ పెద్దపల్లి జిల్లా అధ్యక్షుడు చందుపట్ల సునీల్ రెడ్డి అన్నారు. కాటారం మండల కేంద్రంలో బీజేపీ రాష్ట్ర నాయకులు చల్ల నారాయణరెడ్డితో కలిసి శనివారం మీడియాతో మాట్లాడారు. ఒకప్పుడు అమెరికా, ఆస్ట్రేలియా వంటి దేశాలకు వెళ్లిపోయిన ప్రజలు ఇప్పుడున్న భారతాన్ని చూసి తిరిగి వస్తున్నారన్నారు. ప్రపంచ దేశాల్లో ఎదుగుదలలో భారత దేశం మూడో స్థానంలో ఉందంటే అది కేవలం మోదీ గొప్పతనమేనని అన్నారు. మండల కేంద్రంలో బియ్యం పంపిణీలో మంత్రి శ్రీధర్ బాబు హంగు ఆర్భాటాలతో 20మందికే బియ్యం పంపిణీ చేశారని ఎద్దేవా చేశారు. కేంద్ర ప్రభుత్వ సాయా న్ని తమ ప్రభుత్వం ఇస్తున్నట్టు చెప్పుకుంటాన్నాడని విమర్శించారు. అనం తరం బాబు జగ్జీవన్‌రామ్ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. బీజేపీ మండల అధ్యక్షుడు పాగె రంజిత్, మహదేవపూర్ మండల అధ్యక్షుడు రాంశెట్టి మనోజ్, బండ శ్రీకాంత్, బొమ్మన భాస్కర్‌రెడ్డి, దుర్గం తిరుపతి, సంపత్, స్వామి యాదవ్ పాల్గొన్నారు.

సన్న బియ్యం పంపిణీ చారిత్రకం

మల్హర్, ఏప్రిల్ 5(ఆంధ్రజ్యోతి) : పేదలకు ఉచితంగా సన్న బియ్యం పంపిణీ చారిత్రక నిర్ణయమని కాంగ్రెస్ ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షుడు దండు రమేష్ శనివారం అన్నారు. మండల కేంద్రమైన తాడిచర్లలో స్థానిక కాంగ్రెస్ నాయకులతో కలిసి కార్యక్రమాన్ని ప్రారంభిం చారు. ప్రజలందరు వినియోగిం చుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు కేసారపు చంద్రయ్య, పీఏసీఎస్ డైరెక్టర్ వొన్న తిరుప తిరావు, ధన్నపునేని అశోక్‌రావు, తిర్రి సమ్మయ్య, ఇందారపు చంద్రయ్య, కుంట సదానందం, ఆకుల శ్రీనివాస్, రావుల ఆంజనేయులు, బొబ్బిలి రాజు, అర్ని ఉదయ్, ఇందారపు ప్రభాకర్, దుర్గాప్రసాద్, వెంకటేశ్వర్‌రావు తదితరులు పాల్గొన్నారు.

హేమాచల క్షేత్రంలో
భక్తజన సందడి


హేమాచల ఆలయంలో భక్తులు (ఇన్‌సెట్‌లో) మూల విరాట్టు

మంగపేట, ఏప్రిల్ 5 (ఆంధ్రజ్యోతి): మండలంలోని హేమాచల క్షేత్రంలో కొలువు దీరిన ఆదిలక్ష్మి, చెంచులక్ష్మి సమేత లక్ష్మీనరసింహస్వామి ఆలయాన్ని భక్తులు శనివారం భారీ సంఖ్యలో సందర్శించారు. వివిధ ప్రాంతాల నుంచి సుమారు 20 వేల మంది తరలివచ్చి స్వామి వారిని దర్శించుకున్నారు. ముందుగా చింతామణి జలధారల వద్ద పుణ్య స్నానాలు ఆచరించారు. శ్రీ జలాంజనేయస్వామి, పంచముఖాంజనేయస్వామిని, శ్రీ వేణుగోపాల స్వామిని, రమ సత్యనారాయణస్వామిని దర్శించుకొని మొక్కులు చెల్లించుకున్నారు. అనంతరం కొండపై కొలువుదీరిన లక్ష్మీనర్సింహ స్వామిని పక్కనే కొలువుదీరిన ఆదిలక్ష్మి, చెంచులక్ష్మి అమ్మవార్లను దర్శించుకున్నారు. ప్రధానార్చకుడు ముక్కమల్ల రాజశేఖ రశర్మ ఆధ్వర్యంలో అర్చకులు పవన్ కుమారాచార్యులు, ఈశ్వర్ చంద్‌శర్మ, అనిపెద్ది మురళీకృష్ణశర్మ, వెంకటనారాయణశర్మ, రిటైర్డు అర్చకుడు కైంకైర్యం రాఘవాచార్యులు స్వామివారి మూలవిరాట్టుకు తిలా, తైలాభిషేకాలు చేసి నూతన వస్త్రాలు, గజమాలతో సుందరంగా అలంకరించారు. భక్తులకు దైవ దర్శనాలు గావించి తీర్థ ప్రసాదాలు అందించారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా దేవస్థానం ఈవో శ్రవణం సత్యనారాయణ, అర్చకులు, ఉద్యోగులు ప్రత్యేక చర్యలు చేపట్టారు.

ముఖాముఖి


శ్రీలత
లీగల్ మెట్రాలజీ అధికారి, భూపాలపల్లి జిల్లా

తూకంలో తేడాలొస్తే కఠిన చర్యలు

ఆంధ్రజ్యోతి: తూకాల్లో మోసాలపై ఎలాంటి చర్యలు తీసుకుంటున్నారు?

లీగల్ మెట్రాలజీ అధికారి: తుకాల్లో మోసాలపై కఠిన చర్యలు తీసుకుంటున్నాం. ఈ ఏడాది జిల్లా వ్యాప్తంగా ఇప్పటి వరకు 100 కేసులు నమోదు చేశాం.

ఆంధ్రజ్యోతి: ఏ మేరకు జరిమానాలు విధించారు.?

లీగల్ మెట్రాలజీ అధికారి: నిబంధనలు అతిక్రమించిన వారిపై ఇప్పటి వరకు రాజీ రుసుముగా రూ.4 లక్షల 80 వేలు, ముద్ర రుసుముగా రూ.15 లక్షల 64 వేలు జరిమానాలు విధించాం.

ఆంధ్రజ్యోతి: జిల్లాలోని పెట్రోల్ బంక్‌లు నిబంధనలు పాటించడం లేదనే ఆరోపణలు ఉన్నాయి. మీరు తీసుకుంటున్న చర్యలు ఏమిటి?

లీగల్ మెట్రాలజీ అధికారి: జిల్లా వ్యాప్తంగా 30 పెట్రోల్ బంకులు ఉన్నాయి. వీటన్నింటిని వారానికో మారు తనిఖీలు చేస్తున్నాం. ఎవరైనా ఫోన్‌లో ఫిర్యాదు చేసినా తక్షణమే చర్యలు తీసుకుంటున్నాం.

ఆంధ్రజ్యోతి: మోసాలకు గురైన వారు మీకు ఎలా ఫిర్యాదు చేయొచ్చు.

లీగల్ మెట్రాలజీ అధికారి: మా కార్యాలయంలో లిఖిత పూర్వకంగా గానీ, ఫోన్‌లో గానీ ఫిర్యాదు చేస్తే తక్షణమే స్పందించి చర్యలు తీసుకుంటాం

- కృషకాలనీ (ఆంధ్రజ్యోతి)

చిట్యాలలో ఎమ్మెల్యే కప్ క్రికెట్ పోటీలు

చిట్యాల, ఏప్రిల్ 5 (ఆంధ్రజ్యోతి) : మండల కేంద్రంలోని పీఏసీఎస్ క్రీడా మైదానంలో ఎమ్మెల్యే గండ్ర సీసీపీఎల్ మూడో సీజన్ క్రికెట్ పోటీలు శనివారం ప్రారంభమయ్యాయి. క్రీడాకారులను జిల్లా క్రికెట్ పోటీలను కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి మధు వంశీకృష్ణ పరిచయం చేసుకొని వందేమాతర గీతంతో క్రీడా పోటీలను ప్రారంభించారు. ఎమ్మెల్యే సత్యనారాయణరావు సహకారంతో యువతను ప్రోత్సహించేందుకు ప్రతి ఏడాది చిట్యాల క్రికెట్ ప్రీమియం మంచి వేదిక అవుతోందన్నారు. విజేత జట్టుకు మొదటి బహుమతి రూ. లక్ష, రెండో బహుమతి రూ.50వేలు నగదుతో పాటు కప్‌ను అందించనున్నట్లు క్రీడా నిర్వహణ కమిటీ అధ్యక్షుడు ఇరుకుల పాటి వినయ్‌కుమార్ తెలిపారు. ఈకార్యక్ర మంలో కాంగ్రెస్‌నాయకులు చిలుకల రాయకొమ్ము, గంగాదర రవీందర్, రాము, కమిటీ సభ్యులు లవణ్ బాబు, రాజుకుమార్, సాయినితిన్, శ్రీనివాస్, రాజేందర్, శివ, కుషన్‌బాబు తదితరులు పాల్గొన్నారు.


క్రీడల ప్రారంభోత్సవంలో మధువంశీకృష్ణ

శివాలయం పునర్నిర్మాణానికి విరాళం

చిట్యాల, ఏప్రిల్ 5 (ఆంధ్రజ్యోతి) : మండలంలోని నవాబుపేట శివాలయం పునర్నిర్మాణం పనులకు మండలంలోని ఎలేటి రామయ్యపల్లి గ్రామానికి చెందిన ఎలేటి రాజు-ప్రసన్న, శ్రీనివాస్- జమున దంపతులు రూ.3 లక్షలు విరాళం అందజేశారు. తమ తండ్రి ఎలేటి రాంరెడ్డి జ్ఞాపకార్థం శనివారం ఆలయం అభివృద్ధి కమిటీ అధ్యక్షుడు రత్నాకర్‌రెడ్డికి అందజేశారు. ఆలయం కమిటీ సభ్యులు నరేష్, సత్యనారా యణరెడ్డి, సమ్మిరెడ్డి, శంకర్, నర్సయ్య, సారంగం, అర్చకుడు రఘునందన్ తదితరులు పాల్గొన్నారు.

మంద ప్రభాకర్ జన్మదిన వేడుకలు

మొగుళ్లపల్లి, ఏప్రిల్ 5 (ఆంధ్రజ్యోతి): బహుజన్ సమాజ్ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు మంద ప్రభాకర్ జన్మదిన వేడుకలు శనివారం మండలకేంద్రంలో ఘనంగా జరిగాయి. పార్టీ మండల అధ్యక్షుడు బొచ్చు తిరుపతి, రాష్ట్ర ఈసీమెంబర్ సంగి రవి, జిల్లా ఇన్‌చార్జి వేల్పుగొండ మహేందర్, జిల్లా అధ్యక్షుడు పొన్నం భిక్షపతిగౌడ్ పాల్గొన్నారు.

ఆంధ్రజ్యోతి సదా మీ సేవలో...
దమ్మున్న వార్తలతో అశేష ప్రజాదరణ చూరగొన్న ఆంధ్రజ్యోతికి చందాదారులుగా చేరాలనుకుంటున్నారా!
పత్రికా పంపిణీలో మీరు ఏమైనా అసౌకర్యం ఎదుర్కొంటున్న యెడల నిస్సంకోచంగా మాకు ఫోన్ చేసి చెప్పవచ్చును. మా సిబ్బంది సదా మీ సేవకు సిద్ధంగా వుంటారు.
సంప్రదించవలసినవారు : జయశంకర్
Jayashankar Aco - 9985426984, Bhupalpally SR - 8008795764
Mulugu SR - 9849245045, Eturunagaram SR - 7673960447
ACM - 9985411664